### కర్నాటకలో ఘోరరోడ్డు ప్రమాదం
## ట్రక్కును ఢీకొన్న కారు: నలుగురు దుర్మరణం

బెంగళూరు,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ): కర్నాటకలోని అత్తిబిలి-సర్జాపూర్ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ట్రక్కును కారు ఢీకొట్టిన ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. చనిపోయినవారిలో ఒకే కుటంబానికి చెందిన ముగ్గురు ఉన్నారు. ఈ ప్రమాదంలో అంజనీ యాదవ్(31), నేహా యాదవ్, కుమారుడు ధ్రువ్ యాదవ్, అంజనీ యాదవ్ స్నేహితురాలు సుబ్రదా సంతోష్(27) ఘటనా స్థలంలోనే చనిపోయారు. సంతోష్ భర్త, ఆమె కూతురు ప్రస్తుతం చికత్స పొందుతున్నారు. యుపికి చెందిన అంజనీ యాదవ్ బెంగళూరులో నివసిస్తున్నారు. ప్రస్తుతం అంజనీ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు. రోడ్డుపై ఉన్న వాహనాలను క్రేన్ సహాయంతో పక్కకు తొలగించాం



# నేటి నిజం
తెలుగు దినపత్రిక

website:www.netinijam.com E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 29-8-2019 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 22 పేజీలు 8 వెల: రూ.1/-


# పార్టీ సభ్యత్వ నమోదు అమోఘం

### ప్రజలంతా కెసిఆర్ వెన్నంటి ఉన్నారు
### త్వరలో నియోజకవర్గ స్థాయి సమావేశాలు
### త్వరగా కమిటీలు పూర్తి చేయాలి
### పార్టీ ప్రధాన కార్యదర్శులతో భేటీలో కేటీఆర్

హైదరాబాద్,ఆగస్ట్28 (ఆంఎన్ఎ): పార్టీ సభ్యత్వ నమోదు జరిగిన తీరుపై టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రామారావు సంతృప్తిని వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ తిరుగులేని పార్టీ అన్నారు. కెసిఆర్ పట్ల ప్రజల్లో అచంచలమైన విశ్వాసం ఉందనడానికి పార్టీ సభ్యత్వ నమోదు కూడా కారణమన్నారు. ప్రజలు అభివృద్దిని కోరుకుంటున్నారని, అందుకే ప్రతి ఎన్నికల్లోనూ గులాబీ బాస్ వెంట నడుస్తున్నారని అన్నారు.

తెలంగాణ భవన్ లో పార్టీ ప్రధాన కార్యదర్శులతో కెటిఆర్ సమావేశమయ్యారు. త్వరలో నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహిస్తామని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. పార్టీ కార్యాలయాల పురోగతిపై కేటీఆర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో కమిటీల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే కమిటీల ఏర్పాటు దాదాపు పూర్తయిందని ప్రధాన కార్యదర్శులు తెలిపారు. ఈ నెల 31 నాటికి అన్ని కమిటీలను ఏర్పాటు చేసి సెప్టెంబర్ 1వ తేదీ నాటికి పూర్తిస్థాయి నివేదిక పార్టీకి ఇవ్వాలని కేటీఆర్ కోరారు. పార్టీ సభ్యత్వ నమోదు తోపాటు కమిటీల నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా నియోజకవర్గ స్థాయి సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలని, ఈ మేరకు ఆయా సమావేశాల తేదీలను సైతం పార్టీకి అందజేయాలని తెలిపారు. ఈనెల 31 నాటికి అన్ని కమిటీలను ఏర్పాటు చేసి సెప్టెంబర్ 1 నాటికి పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని సూచించారు. త్వరలోనే నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. అదేవిధంగా జిల్లాల్లో పార్టీ కార్యాలయాల నిర్మాణ పనుల పురోగతి పై కేటీఆర్ సమీక్ష జరిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి
### ఆత్మహత్య చేసుకున్న గృహిణి

హైదరాబాద్,ఆగస్ట్28 (ఆర్ఎన్ఎ): రెండు వేర్వేరు చోట్ల చోటుచేసుకున్న ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఫ్యాబ్ సిటీ గేట్ ముందు కంటైనర్ లారీ-బైక్ ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు. మృతుడిని అమనగల్ మండలం చుక్కాపూర్ పాతకోట తండా గ్రామానికి చెందిన పాతలవత్ వెంకటేశ్‌గా గుర్తించారు. హైదరాబాద్ నుంచి తిరిగి వెళ్తుండగా ఫ్యాబ్ సిటీలోంచి వచ్చిన కంటైనర్ ఢీకొట్టడంతో సంఘటనా స్థలంలోనే అతను మృతిచెందాడు. పహాడిషరీఫ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మరోక ఘటనలో జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం తమ్మడపల్లిలో కిరోసిన్ పోసుకుని నూక రాధిక అనే వివాహిత ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ కలహాలే ఇందుకు కారణంగా ప్రాథమిక సమాచారం.

# నేడు కేసీఆర్ పాలమూరు పర్యటన

### ఎత్తి పోతల పథకం ప్రత్యక్ష పర్యవేక్షణ
### భారీగా ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

హైదరాబాద్,ఆగస్ట్28 (ఆర్ఎన్ఎ): గురువారం 28న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ముఖ్య మంత్రి కేసీఆర్ పర్యటించనున్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు పెండింగ్ లో ఉన్న పలు ప్రాజెక్టులను పరిశీలించనున్నారు. కరివెన, వట్టెం, ఏదులాపూర్ రిజర్వాయర్లు, నార్లపూర్ పంప్ హౌజ్ పనులను పర్యవేక్షించనున్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ లోని పెండింగ్ ప్రాజెక్టుల పనులపై అధికారులతో సీఎం కేసీఆర్ సమీక్ష జరుపనున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు తరహాలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను శరవేగంగా పూర్తి చేసేలా ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాలో పర్యటిస్తారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించడానికి ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు, నార్లాపూర్ గ్రామాల్లో జరుగుతున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను చూశారు. గతంలో పాలకవర్గాల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు నిర్మించుకోలేకపోయామని, వరద జలాలను పూర్తిస్థాయిలో వాడుకోలేక పోయామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చూసి ప్రజలు విశ్వసిస్తున్నారని, అదేవిధంగా పాలమూరు పథకం పనులను శరవేగంగా జరిపించడానికి సీఎం పరిశీలనకు వస్తున్నారని అన్నారు. ఏదుల, వట్టెం జలాశయాలు నిర్మాణం వేగంగా జరుగుతుండగా.. అంజనగిరి, కర్వెనా జలాశయాల పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. రోజుకు 2 టీఎంసీల నీటిని వాడుకొనే విధంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోందని చెప్పారు. 3 వేల చెరువులను వరద జలాలతో నింపడానికి సర్వే చేయిస్తున్నామని తెలిపారు. పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి జిల్లాలో 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తామన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలనే పూజించండి

### పర్యావరణం రక్షణకు బాధ్యత తీసుకోవాలి
### మట్టి విగ్రహాల పంపిణీ చేసిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ): ప్రతిఒక్కరూ మటటి వినాయకవిగ్రహాలను పూజించడం ద్వారా



పర్యావరణ హితాన్ని పాటించాలని అటవీ పర్యావరణ న్యాయ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకును పూజించాలన్నారు. వినాయక చవితి పండగ సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని పేర్కొన్నారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం సాగింది. ఇందులో ఇంద్రకరణ్ రెడ్డి పాల్గొని, ప్రజలకు మట్టి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహించి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 1.60 లక్షల మట్టి గణపతులను తయారు చేసి ఇంటింటికి అందిస్తున్నట్లు తెలిపారు. రంగు విగ్రహాలు వద్దు... మట్టి విగ్రహాలే ముద్దు అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వివిధ రంగుల వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, నీళ్లలో నిమజ్జనం చేయడం వల్ల నీటిలో నివసించే చేపలు, ఇతర జలచరాలకు సైతం హాని కలుగుతుందన్నారు. రసాయనాలతో చేసిన విగ్రహాలు నీళ్లలో నిమజ్జనం చేయడం వల్ల చెరువులు కాలువల్లో మట్టి పేరుకు పోయి నీటి నిల్వల శాతం తగ్గిపోయేందుకు కారణం అవుతుందని వెల్లడించారు. మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసి పూజించడంవల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతోపాటు చెరువులను కలుషితం కాకుండా కాపాడిన వారిమవుతాం అన్నారు. ప్రజలు మట్టితో సహజసిద్ధంగా తయారుచేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించుకోవాలని సూచించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీ వరకు మట్టి విగ్రహాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, ఎఫ్ ఎస్ సిఎస్ చైర్మన్ రాంకిషన్ రెడ్డి, దేవరకోట దేవస్థానం చైర్మన్ ఆవెుడ కిషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, మేడారం ప్రదీప్, డాక్టర్. కృష్ణంరాజు పాకాల రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఏర్పాట్లలో అపశృతి
### విద్యుద్ఘాతానికి ఇద్దరు యువకులు మృతి

గాంధీనగర్,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ): దేశమంతా వినాయక వేడుకలకు సిద్ధమవుతున్న వేళ గుజరాత్‌లో విషాదం చోటుచేసుకుంది. భారీ వినాయక ప్రతిమను తరలించే క్రమంలో విద్యుదాఘాతానికి గురై ఇద్దరు యువకులు మృతిచెందగా.. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకర ఘటన రాష్ట్రంలోని బరోచ్ జిల్లాలో చోటుచేసు కుంది. గణపతి విగ్రహాన్ని తరలిస్తుం డగా విద్యుత్ తీగలు అడ్డంగా ఉండడంతో వాటిని తప్పించేందుకు యువకులు ప్రయత్నిం చారు. ఈ క్రమంలో విద్యుదాఘాతం జరిగింది. ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెం దగా.. తీవ్రంగా గాయపడిన ఐదు గురిని స్థానికులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గణనాథుని వేడుకలకు ముస్తాబవుతున్న వేళ ఈ విషాదం చోటుచేసుకోవడంతో బాధిత కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాయి.

### వేములవాడలో అదుపుతప్పిన పాఠశాల బస్సు
# ముగ్గురు విద్యార్థుల మృతి



రాజన్న సిరిసిల్ల,ఆగస్ట్28(నేటినిజం ప్రతినిధి): వేములవాడ శివారులోని అయ్యప్ప ఆలయం సమీపంలో ఓ ప్రైవేటు పాఠశాల బస్సు అదుపుతప్పి బోల్తాపడింది.

ఈ దుర్ఘటనలో ముగ్గురు విద్యార్థులు మృతిచెం దారు. సంఘటనా స్థలంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా మరో విద్యార్థి తీవ్రంగా గాయపడింది. చికిత్స నిమిత్తం వేములవాడ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మృతిచెందింది. బస్సు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. వ్యాన్ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లుగా సమాచారం. సంఘటనా స్థలాన్ని మంత్రి ఈటల రాజేందర్, జిల్లా ఎస్పీ రాహుల్ హెడ్గే పరిశీలించారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ ఘటనతో విద్యార్తుల కుటుంబంలో విషాదం అలముకుంది. తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

# ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్

### అందుకోసం పటిష్ట భద్రతా వ్యవస్థ ఏర్పాటు
### హోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ): దేశాన్ని ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోడీ పాటుపడుతున్నారని కేంద్ర హోంమత్రి అమిత్ షా వెల్లడించారు. ఈ లక్ష్యసాధనలో ప్రధాని నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ఇందుకోసం దేశ భద్రత అనేది ప్రధాన అంశమని కేంద్ర హోంమత్రి వెల్లడించారు. ఢిల్లీలో నిర్వహించిన బ్యూరో పోలీస్ రీసెర్చ్ డెవలప్‌మెంట్(బీపీఆర్డీ) 49వ అవతరణ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. 'ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తున్నారు. ఆ కల సాకారం కావాలంటే దేశ భద్రత అనేది ముఖ్యమైన అంశం. కాబట్టి అంతర్గతంగా, బయటా పకడ్బందీగా భద్రత నిర్వహించాల్సిన అవసరం ఉంది. దేశ అంతర్గత శాంతి భద్రతల పరిరక్షణ కోసం దాదాపు 34 వేలకు పైగా పోలీసులు అమరులయ్యారు. కాబట్టి భద్రత కోసం మనం ఇంకా శ్రమించి ముందడుగు వేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా పోలీసు వ్యవస్థల్లో తీసుకురావల్సిన మార్పులపై మాట్లాడుతూ..'పోలీసు వ్యవస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్లకు అనుగుణంగా రానున్న రోజుల్లో నూతన సంస్కరణలు తీసుకురావాలి. కానీ ఇది ఒక పెద్ద శ్రమతో కూడుకున్న పని, ఈ పునర్నిర్మాణ కార్యక్రమానికి బీపీఆర్డీ సైతం సహకరించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఐపీసీ, సీఆర్పీసీ వ్యవస్థల్లో తీసుకురావల్సిన మార్పులపై దేశమంతా తిరిగి నిపుణులను సంప్రదించే పక్రియ ప్రారంభమైంది. అదేవిధంగా నేరాలకు సంబంధించి దోషుల్ని వేగంగా పట్టుకునేలా విశ్వవిద్యాలయాల్లో ఫోరెన్సిక్ సైన్స్ విద్యను ప్రోత్సహించాలి. దీని ద్వారా నేరాలు జరిగినపుడు బాధితులకు త్వరగా న్యాయం జరుగుతుంది. చివరగా ఆయన భద్రతాధికారులను ఉద్దేశిస్తూ విచారణలు వీలైనంత ఎక్కువగా శాస్త్రీయ దృక్పథంతో చేపట్టాలని' సూచించారు.

## చరిత్రలో నేటినిజం



కం॥ ధనదేవ శైలి నందున
ఘనమగు సంగీత యిడిన గాయక నటుడై
జనులను మైమరపించుచు
మనలో నా కడగుచు నిలిచె మైకేల్ జాక్సన్ !!

( ఆగష్టు 29 మైకేల్ జాక్సన్ జననం)

-రాధశ్రీ



సెల్: 9494481210

### లక్ష్మీ బ్యారేజ్‌ను సందర్శించిన కలెక్టర్ల బృందం

జయశంకర్ భూపాలపల్లి, ఆగష్టు 28 : రెవెన్యూ స్పెషల్ సెక్రటరీ సోమేష్ కుమార్ నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శిస్తున్నారు. ముక్తేశ్వరస్వామి దర్శనం, పూజల అనంతరం కలెక్టర్లు ప్రాజెక్టు సందర్శనకు బయల్దేరి వెళ్లారు. ప్రాజెక్టు పర్యటనలో భాగంగా కలెక్టర్ల బృందం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌ను సందర్శించింది. నీటి లభ్యత, బ్యారేజ్ సామర్థ్యం, నీటి నిల్వ, వరద సమయంలో నీటి ప్రవాహం, గేట్ల నిర్మాణం తదితర అంశాలపై ఈఎన్‌సీ వెంకటేశ్వర్లు కలెక్టర్లకు వివరించారు.

### వేగంగా వెళ్లి డివైడర్‌ను ఢీకొన్న బైక్
## యువకుడి మృతి

హైదరాబాద్,ఆగస్ట్28 (ఆర్ఎన్ఎ): వేగంగా బైక్ నడిపిన యువకుడు అదుపు తప్పి, వైడర్‌ను ఢీకొట్టి ప్రాణాలు కోల్పోయిన ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. మాదాపూర్ పర్వత్‌నగర్‌కు చెందిన కశిరెడ్డి సుబ్బారెడ్డి కుమారుడు మాధవ్(17) ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు.

సోమవారం స్నేహితుడి పుట్టిన రోజు కావడంతో కేకు తీసుకురావడం కోసం రాత్రి 9గంటల ప్రాంతంలో బైక్‌పై మరో ఇద్దరు స్నేహితులతో కలిసి బయలు దేరాడు. వేగంగా వెళ్లడంతో, మార్గమధ్యలో డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న మాధవ్‌రెడ్డి తీవ్ర గాయాలతో, అక్కడికక్కడే మృతి చెందగా, అతని స్నేహితులు స్వల్ప గాయాలతో బయుట పడ్డారు. అతివేగమే అతని ప్రాణం తీసిందని, హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలతో ఉండే వాడని పోలీసులు పేర్కొన్నారు. ఒక్కగానొక్క కుమారుడు మరణించడంతో అతని తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# 370 రద్దుపై అక్టోబర్‌లో విచారణ

### ఐదుగురు న్యాయమూర్తుల దర్మాసనం ఏర్పాటు
### కేంద్రం, కశ్మీర్ ప్రభుత్వాలకు నోటీసులు

న్యూఢిల్లీ,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ): ఆర్టికల్ 370 రద్దు అంశాన్ని ఢిల్లీలోని సుప్రీంకోర్టు సమీక్షించనున్నది. రద్దును వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై అయిదుగురు సభ్యుల ధర్మాసనం అక్టోబర్‌లో విచారణ చేపట్టనున్నది. కశ్మీర్ అంశంపై దాఖలైన పిటిషన్లను సుప్రీం విచారించింది. ప్రతి పౌరుడికి కశ్మీర్ వెళ్లేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయాలని సీజేఐ తన వాదనల్లో తెలిపారు. అక్టోబర్ మొదటి వారంలో ఆర్టికల్ 370 రద్దుపై వాదనలు ఉంటాయన్నారు. జమ్మూకశ్మీర్ అంశంలో ఓ మధ్యవర్తిని నియమించాలని కేంద్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనను సుప్రీం తోసిపుచ్చింది. కశ్మీర్‌లో మీడియా ఆంక్షలు, ఇంటర్నెట్ సేవల నిలిపివేత లాంటి అంశాలపై మరో వారం రోజుల్లో సుప్రీం విచారణ చేపట్టనున్నది. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దుపై కేంద్రం, జమ్మూ కశ్మీర్ ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లోగా సమాధానం చెప్పాలంటూ ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం నిర్ణయంపై దాఖలైన మొత్తం 14 పిటిషన్లపై ఐదుగురు న్యాయమూర్తులు గల రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టనున్నట్టు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ పేర్కొన్నారు. అక్టోబర్ మొదటివారం నుంచి ఈ పిటిషన్లపై విచారణ ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. ఆర్టికల్ 370 రద్దు, జమ్మూ కశ్మీర్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడాన్ని సవాల్ చేయడంతో పాటు జమ్మూకశ్మీర్‌లో కొనసాగుతున్న ఆంక్షలను ఎత్తివేయాలంటూ పిటిషర్లు విన్నవించారు. కాగా ఈ అంశంపై కేంద్రానికి నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదంటూ కేంద్రం పేర్కొనడంతో సుప్రీం స్పందిస్తూ.. ఏమి చేయాలో మాకు తెలుసు. మేము ఆదేశాలు ఇచ్చాం. ఇందులో ఇక ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది. కేంద్రం తరఫున అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్, సోలిసిటర్ జనరల్ సుప్రీంకోర్టుకు హాజరయ్యారు. కాగా జమ్మూ కశ్మీర్‌కు ఇంటర్‌లొక్యూటర్‌ను నియమించాలన్న కేంద్రం విజ్ఞప్తిని సైతం సుప్రీం తిరస్కరించింది.

## మావోల కాల్పుల్లో జవాన్ మృతి

భువనేశ్వర్,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ): మల్కన్‌గిరి జిల్లా బొండా ఘాట్ పరిసర ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాల సిబ్బందికి మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో ఓ జవాను మృతిచెందగా మరో జవాను గాయపడ్డాడు. సంఘటనా స్థలంలో ఎదురు కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయి. డిస్ట్రిక్ట్ వాలంటరీ ఫోర్స్(డీవీఎఫ్) సిబ్బంది, స్పెషల్ ఆపరేషన్ గ్రూప్(ఎస్ఓజీ) సంయుక్తంగా మావోయిస్టుల ఆచూకీకి గాలింపు చర్యలు చేపట్టారు.


ఆహ్వానం
శ్రీ త్యాగరాయగానసభ నిర్వహణలో
(ప్రపంచ రికార్డులు పొందిన సంస్థ) రి.నెం.103/1967
53 Years
'ఎందరో మహానుభావుల మధురస్మృతులతో' భాగంగా
ప్రముఖ సాహితీవేత్త శ్రీ గిడుగు రామ్మూర్తి పంతులు గారి జయంతి
ఆ పాత మధుర గీతాలు
తేది: 29.08. 2019 సా॥6.00 గం॥లకు వేదిక: కళా లలిత కళావేదిక (ఏసి)
ముఖ్య అతిథి : డా॥ వకుళాభరణం కృష్ణమోహన్ రావు
తెలంగాణ బి.సి.కమీషన్ సీనియర్ సభ్యులు
సభాధ్యక్షులు : శ్రీ కళా వి.ఎస్. జనార్ధన్ మూర్తి
అధ్యక్షులు, శ్రీ త్యాగరాయగానసభ
విశిష్ట అతిథి : శ్రీ బైసా దేవదాసు
సంపాదకులు, నేటినిజం
ఆత్మీయ అతిథి : శ్రీమతి శారద
గాయని



## "పుట్టినరోజు పండుగే అందరికి మరి పుట్టింది ఎందుకో తెలిసేది ఎందరికి.."

ఆగష్టు 19 నుండి 23 వరకు రవీంద్రభారతిలో

# కనివిని ఎరగని రీతిలో రామన్న సప్తతి వేడుకలు






సభలో ప్రసంగిస్తున్న శ్రీనివాస్ గౌడ్. వేదికపై బి. శివకుమార్, డా॥ ఏనుగు నర్సింహారెడ్డి, డా॥ వకుళాభరణం క్రిష్ణమోహన్, జూలూరు గౌరీశంకర్, అల్లం నారాయణ, డా॥ చక్రపాణి, బి.యస్.రాములు, డా॥ విజయభారతి, నారా కిషోర్ రెడ్డి, డా॥ఆంజనేయ గౌడ్, మామిడి హరిక్రిష్ణ.


















తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్, సామాజిక తత్వవేత్త, బి.ఎస్. రాములు 70వ జన్మదిన (సప్తతి) ఉత్సవాలు ఆగస్టు 19 నుండి 23 వరకు అత్యంత వైభవంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగాయి. విశాలసాహిత్య అకాడమి ఆధ్వర్యంలో యువ రచయితలను ప్రోత్సహించేందుకు సాహిత్య, స్ఫూర్తి పురస్కారాలు, సామాజిక రంగాల్లో విశేష కృషి చేసిన వారికి, ప్రతిభా పురస్కారాలు, జీవన సాఫల్య పురస్కారాలు అందజేయడం జరిగింది.

సామాజిక తత్వవేత్త, మహామహోపాధ్యాయ, కథా సామ్రాట్ బి.ఎస్. రాములు 70వ జన్మదిన వేడుకలకు అతిరథ మహారథులు, బి.ఎస్. అభిమానులు, సాహితీవేత్తలు తరలివచ్చి ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలకు వివిధ జిల్లాలకు చెందిన 300 మందికి పైగా రచయితలు, సాహితీవేత్తలు, సామాజికవేత్తలకు కథ, నవల, కవిత, ప్రక్రియలతో పాటు సామాజిక రంగాల్లో కృషి చేసినవారికి పురస్కారాలు అందజేసి ఘనంగా సన్మానించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖైరతాబాద్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో బి.ఎస్. రాములు రచనలపై రెండురోజుల 'సాహిత్య సమాలోచన' జాతీయ సదస్సు నిర్వహించారు.

తొలి రోజు 19న విశాల సాహితి పురస్కారాలు బి.ఎస్. సప్తతి ఉత్సవాల్లో భాగంగా ఆగస్టు 19న నిర్వహించిన సమావేశానికి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీశంకర్ అధ్యక్షత వహించారు. పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారి శాఖామాత్యులు శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ ఘంటా చక్రపాణి, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు డా॥ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, డా॥ ఆంజనేయ గౌడ్, పోచంపల్లి స్వామి రామానంద తీర్థ శిక్షణా సంస్థ డైరెక్టర్ నారా కిషోర్‌రెడ్డి, డా॥ బొజ్జా విజయభారతి, డా॥ ఏనుగు నర్సింహారెడ్డి, మామిడి హరిక్రిష్ణ రచయితలు పాల్గొన్నారు.

## సమాజాన్ని జాగృతం చేస్తున్న బి.ఎస్. రాములు -మంత్రి శ్రీనివాస్ గౌడ్

సమాజంలో నాగరికత నేర్పిన చిన్న వృత్తులు, జాతులను జాగృతం చేయడానికి బి.ఎస్. రాములు విశేష కృషి చేశారని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారి శాఖామాత్యులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. విశాల సాహిత్య అకాడమి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలోని పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో బీసీ కమిషన్ ఛైర్మన్, సామాజిక తత్వవేత్త బి.ఎస్. రాములు 70వ జన్మదిన (సప్తతి) సందర్భంగా నిర్వహించిన ఐదు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు మంత్రి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

తెలంగాణాలో అభివృద్ధి జరుగుతున్నప్పటికి కొంతమంది పనిగట్టుకొని వ్యతిరేక ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టడానికి సాహితీవేత్తలు, రచయితలు తమ కలానికి పదును పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారులు తమ సాహిత్యంతో ప్రజలను చైతన్యవంతులను చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారులదే కీలకపాత్ర అని, వారు చూపిన బాటలోనే తాము నడిచామని అన్నారు. సమాజానికి నాగరికత నేర్పిన వృత్తి కులాలవారికోసం తపిస్తున్న సామాజిక తత్వవేత్త బి.ఎస్. రాములు అని కొనియాడారు. సమాజంలో మార్పు రావాలనే తపన, విప్లవభావాలు ఆయనలో కనిపిస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆదినుండి భావజాలాన్ని వ్యాప్తిచేస్తూ, తన రచనలతో ప్రజలను చైతన్యవంతులను చేశారన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఉద్యమకారులను నడిపించేందుకు ప్రతినెలా ఒక పుస్తకాన్ని వెలువరించి, రాష్ట్ర సాధనలో భాగస్వాములయ్యారన్నారు. తన రచనల ద్వారా బంగారు తెలంగాణ సాధన కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజలను జాగృతం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న బీడీ కార్మికులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు ఆసరా పథకం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, కేసిఆర్ కిట్, కేజి టు పీజి ఉచిత రెసిడెన్షియల్ విద్య వంటి పథకాలను అట్టడుగు వర్గాలకు చేరేందుకు తన రచనలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు.

## ప్రతి ఉద్యమంలో బి.ఎస్. ముద్ర

### -డా॥ ఘంటా చక్రపాణి

తెలంగాణ రాష్ట్ర **పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్** డా॥ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఉద్యమంతోపాటు బహుజన ఉద్యమాల్లో సైతం బి.ఎస్. రాములు తనదైన ముద్ర వేశారని, జ్ఞాన పిపాసి, తత్వవేత్త బి.ఎస్. రాములు అని కొనియాడారు. వేలాదిమంది విద్యార్థులకు బి.ఎస్. వ్యక్తిత్వం ఆదర్శమని, ఆయన రచనలు స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతిని కాంక్షించే మహామహోపాధ్యాయుడని అన్నారు. విద్యతో కలిగే ప్రయోజనాలను వివరించి వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు. బి.ఎస్.తో తనకు చిన్ననాటినుండే అనుబంధం ఉందన్నారు. ఆరో తరగతి చదివేందుకు తమ తల్లిదండ్రులు చదివించేందుకు ఆసక్తి చూపకపోవడంతో బి.ఎస్. రాములు తమ ఇంటికి వచ్చి చదువుతో కలిగే ప్రయోజనాలు వివరించారు. తనను ఆరో తరగతిలో చేర్పించి, తన అభ్యున్నతికి బాట వేశారని చిన్ననాటి సంఘటనను ఘంటా చక్రపాణి గుర్తు చేసుకున్నారు. వెనుకబడిన తరగతుల కోసం తపనపడే బి.ఎస్. రాములు కృషికి తగిన గుర్తింపు లభించిందని అన్నారు. ఆశ్రిత కులాలు, వారి జీవన విధానం, విద్యా, ఉద్యోగ రంగాల్లో వారికి దక్కాల్సిన వాటా కోసం బి.ఎస్. చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. కళాశాలలు, యూనివర్శిటీకి విద్యార్థు లకు సమాజం పట్ల అవగాహన కల్పిస్తూ, చైతన్యపరిచారని అన్నారు. కాకతీయ యూనివర్శిటీకి తరచూ వస్తూ, విప్లవ భావజాల వ్యాప్తికోసం కృషి చేశారని, బి.ఎస్. సమావేశాలకు వందలాదిమంది విద్యార్థులు హాజరై స్ఫూర్తి పొందారన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తూ, సమయాన్ని సద్వినియోగం చేసుకొని, సమాజ హితమే ధ్యేయంగా రచనలు చేస్తున్న బి.ఎస్. రాములు ధన్యజీవుడని అన్నారు.

## సమాజ హితమే తన తత్వం

### -ప్రెస్ అకాడమి ఛైర్మన్ అల్లం నారాయణ

ప్రెస్ అకాడమి ఛైర్మన్ అల్లం నారాయణ బి.ఎస్. రాములుతో తనకున్న 40 ఏళ్ళ సాన్నిహిత్యాన్ని పంచుకున్నారు. సామాజిక తత్వవేత్త తెలంగాణ తొలితరం ఉద్యమం నుంచి తెలంగాణ మలి ఉద్యమం వరకు బి.ఎస్. రాములు తన రచనల ద్వారా సమాజాన్ని జాగృతం చేశారన్నారు. సమాజానికి కొత్త ప్రాపంచిక దృక్పథాన్ని పరిచయం చేశారన్నారు. అస్తిత్వ ఉద్యమాలు ప్రబలుతున్న తరుణంలో ఆయన ఉద్యమాల్లో నిలబడ్డారన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమాన్ని తన రచనల్లో సంక్షిప్తం చేశారన్నారు. బి.ఎస్. రాములు నిత్యం రచనలు చేస్తూ సమాజాన్ని చైతన్యపరిచే గొప్ప వ్యక్తి, తెలంగాణ జీవన ప్రతినిధి బి.ఎస్. రాములు అని కొనియాడారు. బీసీల అభ్యున్నతి కోసమే ప్రభుత్వంలో పని చేస్తూ, బీసీ కమిషన్ ఛైర్మన్ పదవికి వన్నె తీసుకువచ్చారన్నారు. చిన్న తనంనుండి కష్టాలను, కన్నీళ్లను అనుభవించిన బి.ఎస్. రాములు అట్టడుగు వర్గాల ప్రజల కష్టాలకు స్పందిస్తూ, వారి అభ్యున్నతే ధ్యేయంగా ఆశ్రిత కులాల జీవన స్థితిగతులను క్షేత్రస్థాయిలో పర్యటించి, తెలుసుకొని వారి అభివృద్ధికి అవసరమైన సిఫారసులు చేస్తున్నారన్నారు. బి.ఎస్. తాత్విక చింతన, రచనలపై తరచూ చర్చించుకునేవారిమని గుర్తు చేసుకున్నారు. సమాజ హితం కోరి బహుజనతత్వాన్ని ప్రచారం చేస్తూ, ప్రజలందరికీ రాజ్యాంగం కల్పించిన హక్కులు అందాలని, సంపద పంపిణీ జరగాలని, అందరికీ సమాన అవకాశాలు దక్కాలని, సమాజంలో ఏ కులం గొప్పది, ఏ కులం తక్కువ కాదని, అందరూ సమానమే అనే భావజాలాన్ని ప్రచారం చేస్తున్నారన్నారు. సమాజ హితమే తన ధ్యేయంగా నిత్యం రచనల ద్వారా కృషి చేస్తున్న సామాజిక తత్వవేత్త బి.ఎస్. రాములు అని కొనియాడారు. తన 70వ యేట కూడా చురుకుగా రచనలు చేస్తూ, సమాజం కోసం పాటుపడుతున్న బిఎస్ రాములు యువత రచయితలకు ఆదర్శప్రాయుడని అన్నారు.

## సాహితీ వేత్తలు, రచయితలకు బిఎస్ ప్రోత్సాహం...


### – బి.శివకుమార్ ఛైర్మన్, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ

తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ బి.శివకుమార్ మాట్లాడుతూ బి.ఎస్.రాములు తన రచనలతో యువ రచయితలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. విశాల సాహితీ పురస్కారాలు అందజేస్తూ, యువతరాన్ని సాహిత్యం వైపు నడిపిస్తున్నారని అన్నారు. కథల బడి వంటి పుస్తకం ద్వారా కథలు ఎలా రాయాలో కూడా వివరిస్తూ, విద్యార్థులను సాహితీ వేత్తలుగా తీర్చిదిద్దడంతో బి.ఎస్. సేవలు ఎనలేనివని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాహితీకారులు, కళాకారులకు సీఎం కేసీఆర్ ప్రోత్సాహం అందిస్తున్నారని అన్నారు. బిఎస్ రాములు విశాల సాహితీ ప్రతిభ, స్ఫూర్తి, జీవన సాఫల్య పురస్కారాలు అందజేస్తూ సాహితీ రంగానికి తనవంత సేవ చేస్తున్నారని అన్నారు. బిఎస్ తన రచనలతో విద్యార్థుల్లో స్ఫూర్తి రగిలిస్తున్నారని అన్నారు.

## క్రమశిక్షణకు మారుపేరు..

### – జూలూరు గౌరీ శంకర్, బీసీ కమిషన్ సభ్యుడు

బిఎస్ రాములు క్రమశిక్షణకు మారుపేరని బీసీ కమిషన్ సభ్యుడు జూలూరు గౌరీ శంకర్ అన్నారు. బీసీ కమిషన్ ఛైర్మన్‌గా బీసీల అభ్యున్నతికి అనునిత్యం కృషి చేస్తున్నారని అన్నారు. 70ఏళ్ల వయసులో కూడా బిఎస్ రాములు నవ యువకుడిలా పనిచేస్తున్నారని కొనియాడారు. కాలానుగుణంగా వస్తున్న సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, స్ఫూర్తిగా నిలుస్తున్నారని జూలూరు గౌరీశంకర్ అన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, క్రమశిక్షణకు బిఎస్ మారుపేరుగా నిలిచారని, ఆయన సాన్నిహిత్యంలో పనిచేయడంతో ఎంతో ఉత్సాహాన్నిస్తోందని ఆయనన్నారు.





























# విశాల సాహితీ పురస్కారాలు

యువ రచయితలు, సాహితీవేత్తలు, సామాజికవేత్తలను ప్రోత్సహిస్తూ, సమాజాభివృద్ధికి బాటలు వేసేందుకు బీఎస్ రాములు 1998 నుండి విశాల సాహితీ పురస్కారాలు అందజేస్తున్నారు. రవీంద్ర భారతి జయరాజ్ మినీ హాల్ నిర్వహించిన బిఎస్ రాములు 70వ సప్తతి ఉత్సవాల్లో భాగంగా కథలు, కవితలు,నవలలు, కథల సంపుటి వంటి సాహితీ ప్రక్రియల్లో 2011 నుండి కృషి చేసిన 16మంది రచయితలకు విశాల సాహితీ పురస్కారాలు అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో రామచంద్రమౌళి, ఐతా చంద్రయ్య, దిలావర్, అనిశెట్టి రజిత,ఎ.ఎన్.జగన్నాథ శర్మ, బొజ్జా విజయభారతి, వంగూరి చిట్టెన్‌రాజు, శిరంశెట్టి కాంతారావు, నారాయణ స్వామి, గూడ అంజయ్య(కుటుంబ సభ్యులకు), కొండవీటి సత్యవతి, విహారి, బండ సరోజన, సయ్యద్ నశీర్ అహ్మద్, కె.జితేంద్రబాబు, జీవన్‌లకు పురస్కారాలు అందుకున్న వారిలో ఉన్నారు.

# పురస్కార గ్రహీతల గురించి..

రామా చంద్రమౌళి 35 నవలలు, 350 కథలు, అనేక కవితా సంపుటాలు ప్రచురించారు. కలకత్తాలో, ప్యారిస్‌లో, దేశంలోని అనేక ప్రాంతాల్లో పలు పురస్కారాలు అందుకున్నారు. ప్రిన్సిపాల్‌గా రిటైరయ్యాక ఇంజనీరింగ్ కాలేజి ప్రొఫెసర్‌గా వరంగల్‌లో పనిచేస్తున్నారు.

ఐతా చంద్రయ్య కథలు, నవలలు, నాటికలు, కవితలు ఎన్నో రాశారు. పలు గ్రంథాలు వెలువరించారు. జాతీయ సాహిత్య పరిషత్ అవగాహణతో ఇరివిగా రచనలు చేస్తున్నారు. సిద్దిపేటకు చెందిన వీరు పోస్టాఫీసులో పనిచేసి రిటైర్ అయ్యారు.

దిలావర్ అనేక కథలు, నవలలు, కవితలు రాసి ప్రసిద్ధి పొందారు. ఖమ్మం జిల్లాకు చెందిన వీరు తన అమెరికా పర్యటన అనుభవాలను ప్రత్యేకంగా వెలువరించారు. వీరు రాసిన మొగులు నవల కూడా విశాలసాహితి పురస్కారానికి ఎంపికయ్యింది.

అనిశెట్టి రజిత సామాజిక ఉద్యమంలో నిరంతరం క్రియాశీలి. వీరు మహిళల కవితలను సంకలనం చేసి ప్రత్యేకంగా పుస్తకాలు వెలువరించారు. అనేక కథలు, పలు కవితా సంకలనాలు రచించారు. కాకతీయ యూనివర్శిటీ నుండి రిటైర్డ్ అయినతర్వాత పూర్తికాలం తెలంగాణ మహిళా సాహిత్యం గురించి కృషి చేస్తున్నారు.

గూడ అంజయ్య 'ఊరు మనదిరా' పాటతో సుప్రసిద్ధులు. వీరి 'పొలిమేర' నవల తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం పొందింది. అనేక పాటల పుస్తకాలు వెలువరించారు. దళిత కథలు ఒక సంపుటిగా ప్రచురించారు. అనేక సినిమా పాటలు రాశారు. ఆదిలాబాద్ జిల్లా లక్సెట్టిపేట ప్రాంతం నుండి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. వీరు ఇటీవలే మరణించారు.

జీవన్ సామాజిక సాహిత్య ఉద్యమాలకు జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి. నిశ్శబ్దంగా తన కృషి తాను చేసుకుంటూ వెళ్తుంటారు. గిరిజన కథల సంకలనం తన సంపాదకత్వంలో 'ఇప్పపూలు' ప్రచురించారు.

శిరంశెట్టి కాంతారావు బహుమతుల రచయితగా సుప్రసిద్ధులు వీరు ఏది రాసినా అది ఏ పత్రికలోనైనా బహుమతి పొందాల్సిందే. ఆధునిక రచయితల్లో ఇంతటి నైపుణ్యం, అవకాశం వీరికే సాధ్యపడింది. 'కంచి మేకలు', 'మట్టితాళ్లవల' కథా సంపుటాలకు విశాలసాహితి పురస్కారం ఇవ్వడం జరుగుతుంది.

వంగూరి చిట్టెన్‌రాజు అమెరికాలో స్థిరపడ్డారు. దశాబ్దాలుగా అమెరికాలో, ఇటు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు సాహిత్యం కోసం విశేష కృషి చేస్తున్నారు. అమెరికా తెలుగు రచయితల మహాసభలను నిర్వహిస్తున్నారు. అమెరికా తెలుగు కథలను అనేక సంపుటాలుగా ప్రచురించారు. అమెరికా తెలుగు కథానిక సంకలనాలకు సంపాదకులుగా వీరి జీవితకాల కృషికిగాను విశాలసాహితి పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది.

రాయలసీమలోని అనంతపురానికి చెందిన నారాయణస్వామి అమెరికాలో స్థిరపడ్డారు. చక్కని కథకుడు. ఇంటర్‌నెట్ మాధ్యమం ద్వారా కథలు రాయడంలో నిపుణులు. వీరి 'రంగుటద్దాల కిటికీ, ఇతర కథలు సంపుటాలకు విశాలసాహితి పురస్కారం ఇవ్వడం జరుగుతున్నది.

నవ్య వీక్లీ సంపాదకులైన ఎ.ఎన్. గజన్నాథ శర్మ స్వతహాగా చక్కని రచయిత. ఉత్తరాంధ్ర శ్రీకాకుళం జీవితాల్ని నేటి కథల్లో చిత్రించారు. అనేక కలం పేర్లతో ప్రాచీన ఇతిహాస కథలను సులభంగా, సరళంగా పత్రికలకు పరిచయం చేస్తున్నారు. వీరి 'పేగుకాలిన వాసన' కథల సంపుటి విశాలసాహితి పురస్కారానికి ఎంపికయ్యింది.

కొండవీటి సత్యవతి సుప్రసిద్ధ రచయిత్రి. 'భూమిక' పత్రిక సంపాదకులు. అనేక సామాజిక కార్యక్రమాల్లో, మహిళా ఉద్యమాల్లో, దశాబ్దాలుగా కృషి చేస్తున్నారు. వీరి మెలకువ, సందర్భం, జీవితకాల కృషికిగాను విశాలసాహితి పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది.

విహారి సుప్రసిద్ధ రచయిత. కవి, కథకుడు. సాహిత్య విమర్శకుడు. ఆయా రచయితల కథలను పరిచయం చేస్తూ వందలాది వ్యాసాలు పత్రికల్లో రాశారు. పుస్తకాలు వెలువరించారు. రామాయణాన్ని పద్యాల్లో తనదైన శైలితో రాశారు.

కొలకలూరి ఇనాక్, బి.ఎస్. రాములు తదితరుల సాహిత్య కృషిపై ప్రత్యేక విశ్లేషణ గ్రంథాలు వెలువరించారు. వీరిని 'కథాకృతి', 'తత్వం' సంపుటాలతోపాటు జీవితకాల కృషికి విశాలసాహితి పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది.

బొజ్జా విజయభారతి సుప్రసిద్ధ సాహితీవేత్త తెలుగు అకాడమి డైరెక్టర్‌గా పనిచేసి రిటైర్డ్ అయ్యారు. ప్రాచీన ఆధునిక సాహిత్యాలను అంబేడ్కర్ దృక్పథంతో, శాస్త్రీయ దృక్పథంతో, మహిళా దృక్పథంతో, పునర్ వ్యాఖ్యానిస్తూ, విశ్లేషిస్తూ అనేక రచనలు చేశారు. వీరి జీవితకాల కృషికిగాను విశాలసాహితి పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది.

బండ సరోజన పాఠశాల స్థాయి పాఠ్యపుస్తకాల నిర్మాణంలో దశాబ్దాల అనుభవాన్ని సాధించారు. అనేక పాఠ్యపుస్తకాలను రూపొందించారు. కవిగా, రచయిత్రిగా, సుప్రసిద్దులు. వీరి స్వీయ చరిత్రను అత్యంత మనోహరంగా ప్రచురించారు. వీరి జీవిత కాల కృషికిగాను విశాలసాహితి పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది.

సయ్యద్ నశీర్ అహమ్మద్ గుంటూరు జిల్లా వాసి చరిత్రలో ముస్లింల పాత్ర ప్రాధ్యానత గురించి జాతీయ ఉద్యమంలో ముస్లిం ఉద్యమకారులు, నాయకుల గురించి అనేక గ్రంథాలను అధ్యయనం చేసి నూతన అంశాలను వెలికితీసి పలు గ్రంథాలను వెలువరించారు. ఇందుకుగాను విశాలసాహితి పురస్కారానికి ఎంపికచేయడం జరిగింది.

కె. జితేంద్రబాబు పలు భాషలు తెలిసిన సాహితీవేత్త. అనేక అనువాదాలతోపాటు, సామాజిక చరిత్రను రాయడంలో విశేష కృషి చేశారు. నిజామాంధ్ర మహాసభల చరిత్రను అనేక సంపుటాలుగా ప్రచురించారు. ఇందుకుగాను విశాలసాహితి పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది.

ఇలా ఒక్కొక్కరు ఒక్కొక్క రంగంలో విశేష కృషి చేశారు. కొందరు తమ రంగాలకు జీవితాన్ని అంకితం చేశారు. వీరందరిని అభినందిస్తూ విశాలసాహితి పురస్కారాలను అందజేయడం జరుగుతుంది.

## పురస్కార గ్రహీతలు..

| | | |
|---|---|---|
| 1. | రామాచంద్రమౌళి | 1. 25 ఏళ్ళనాటి కథలు |
| | | 2. జనన బీభత్సం-మరణ మృదంగం |
| 2. | ఐతా చంద్రయ్య | 1.నీడల జాడలు, 2. అంకితం |
| 3. | దిలావర్ | 1. మచ్చు బమ్మ, 2. దూరాల చేరువలో |
| 4. | అనిశెట్టి రజిత | 1. మట్టిబంధం, 2. ఇతర కథలు |
| 5. | గూడ అంజయ్య | 1. దళిత కథలు, 2. పొలిమేర (నవల) |
| 6. | జీవన్ | 1. ఇప్పపూలు (గిరిజన కథల సంకలనం) |
| 7. | శిరంశెట్టి కాంతారావు | 1. కంచి మేకలు, 2. మట్టితాళ్ళవల |
| 8. | వంగూరి చిట్టెన్ రాజు | అమెరికా కథానికలు సంకలనాలు |
| 9. | నారాయణస్వామి | రంగుటద్దాల కిటికీ, ఇతర కథలు |
| 10. | ఎ.ఎన్.జగన్నాథ శర్మ | పేగు కాలిన వాసన |
| 11. | కొండవీటి సత్యవతి | మెలకువ సందర్భం, 'భూమిక' పత్రిక |
| 12. | విహారి | కథాకృతి, ప్రాప్తం |
| 13. | బొజ్జా విజయభారతి | సాహిత్య సామాజిక, సైద్ధాంతిక రచనలు |
| 14. | బండ సరోజన | పాఠ్యపుస్తకాల రచన |
| 15. | సయ్యద్ నశీర్ అహమ్మద్ | ముస్లింల చరిత్ర గ్రంథాలు |
| 16. | కె. జితేంద్రబాబు | నిజాం ఆంధ్ర మహాసభల సంపుటాలు |

# సాహితీ దిక్సూచీ బిఎస్.రాములు

## -ఆయాచితం శ్రీధర్, చైర్మన్, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ

తెలంగాణ రాష్ట్ర సాహితీ వేత్తలకు బిఎస్ రాములు రచనలు దిక్సూచీ అని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్ అన్నారు. బిఎస్ రచనలు యువ రచయితలకు స్ఫూర్తిదాయంగా నిలిచాయని ఆయన కొనియాడారు. బిఎస్.రాములు 70వ జన్మదిన సప్తతి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు రవీంద్రభారతి పైడి జయరాజ్ హాల్‌లో ఆగస్టు 20న నిర్వహించిన సమావేశంలో 2019 సాహితీ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమానికి నేషనల్ బుక్ ట్రస్ట్ డైరెక్టర్ పత్తిపాక మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కథ, నవల, కవితల ప్రక్రియల్లో సాహితీవేత్తలకు సాహితీ పురస్కారాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. బిఎస్ రచనల్లో తెలంగాణ బతుకు చిత్రం కనపడుతుందని అన్నారు. తెలంగాణ యాస, భాష, సంస్కృతికి తన రచనల్లో పట్టం కట్టారని అన్నారు. బిఎస్ రచనలపై పీహెచ్‌డీ చేయడం ఆయన రచనల్లోని భూమికకు అద్దం పడుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పల్లె ప్రజల జీవన విధానం, స్థితిగతులు, నిరుపేదల జీవన విధానం, ఆకలి బాధలు, తెలంగాణ ప్రజల కష్టాలకు బిఎస్ అక్షర రూపమిచ్చారని అన్నారు.

# బిఎస్ రచనలు..

# బంగారు తెలంగాణకు బాట

## -బి. శివకుమార్

2019 విశాల సాహితీ పురస్కార గ్రహీతలకు ముఖ్య అతిథి తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, తెలంగాణ నాటక అకాడమీ చైర్మన్ బి.శివకుమార్, బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీ శంకర్, తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, నేషనల్ బుక్ ట్రస్టు డైరెక్టర్ పత్తిపాక మోహన్‌లు పురస్కార గ్రహీతలకు పురస్కారాలు అందజేసి, సన్మానించారు. బీఎస్ రాములు రచించిన పుస్తకాలు అందజేశారు. ముఖ్య అతిథులను సన్మానించారు. రచయిత జయకర్ రాపోలు రచించిన 'తెలంగాణ జన జీవితం, అంత ర్మథనం పుస్తకాలను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మన్ బి.శివకుమార్ మాట్లాడుతూ బిఎస్ రాములు రచనలు బంగారు తెలంగాణకు బాటలు వేస్తున్నాయని అన్నారు. తెలంగాణ సమాజంలోని ప్రజల కష్ట, సుఖాలను తన రచనల్లో పొందుపరుస్తున్నారని అన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతిని తన రచనల్లో నిక్షిప్తం చేస్తూ, భావితరాలకు అందిస్తున్నారని అన్నారు. 2019 పురస్కారాలు వేముల ప్రభాకర్ డాక్టర్ గడ్డం మోహన్‌రావు, జయకర్ రాపోలు, సబ్బని లక్ష్మీనారాయణ, బండారి సుజాత, శ్రీమతి భైరవి, బందరబోయిన శ్రీనివాస్, మామిడిపల్లి ఇంద్రాణి, జాజుల గౌరీ, దారం గంగాధర్, మేకిని దామోదర్, ఆకారపు పాండురంగ ప్రజాసింగ్, తండ హరీశ్ గౌడ్, కడియాల సురేశ్‌కుమార్, ఇసనాక మురళీధర్, పి.వి.మూర్తిరాజు బీఎస్ రాములు పురస్కారాలు అందుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్‌తోపాటు బీసీ కమిషన్ సభ్యుడు జూలూరు గౌరీ శంకర్, నేషనల్ బుక్ ట్రస్టు తెలుగు విభాగం ఎడిటర్ డా॥పత్తిపాక మోహన్, అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్.నీరజ పాల్గొన్నారు.

## కథ, నవల, కవిత, ప్రక్రియలకు

### విశాల సాహితి బి.ఎస్. రాములు అవార్డులు-2019

| | | |
|---|---|---|
| శ్రీ వేముల ప్రభాకర్ | - | వరకవి భూమగౌడు |
| డాక్టర్ దిలావర్ | - | మొగులు |
| డాక్టర్ గడ్డం మోహన్ రావు | - | కొంగవాలు కత్తి |
| శ్రీ జయకర్ రాపోలు | - | తెలంగాణ జన జీవితం |
| శ్రీ సబ్బని లక్ష్మీనారాయణ | - | తెలంగాణ పదాలు |
| శ్రీ ఐతా చంద్రయ్య | - | బతుకు తొవ్వ |
| డాక్టర్ బండారి సుజాత | - | తెలంగాణ ఆకాంక్ష |
| శ్రీమతి భైరవి | - | మహతి |
| శ్రీ బందరబోయిన శ్రీనివాస్ | - | తాతామనవడు |
| శ్రీమతి మామిడిపల్లి ఇంద్రాణి | - | నా కథ |
| శ్రీమతి జాజుల గౌరి | - | అబ్బో బంగారు సాయ ఓ లలనా |

**సదస్సు ప్రారంభ సమావేశం తేది: 21 ఆగస్టు ఉదయం 10 గంటల నుండి...**

ఆగస్టు 21, 22 రెండు రోజుల జాతీయ సదస్సులో భాగంగా **21వ తేది నాడు సాహిత్య సమాలోచన సదస్సు ఉదయం సెషన్ 10 గంటలకు ప్రారంభం అయింది.** అధ్యక్షులు డాక్టర్ డి.ఎస్.రాజేంద్రసింగ్, ప్రిన్సిపాల్ ప్రభుత్వ డిగ్రి కళాశాల ఖైరతాబాద్, వారి ఆధ్వర్యంలో సభా కార్యక్రమం ప్రారంభం అయింది. ముఖ్య అతిథులుగా ఆచార్య కొలకలూరి ఇనాక్ (పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి చైర్మన్, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత, పూర్మ వైస్ చాన్సలర్, (శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటి), వి. రామచంద్రం, పూర్వ వైస్ చాన్సలర్, ఉస్మానియా యూనివర్సిటి, విశిష్ట అతిథులు మామిడి హరికృష్ణ ద్వి సహస్ర వ్యాస వచోనిధి, డైరెక్టర్ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ. ఆత్మీయ అతిథులు బైస దేవదాస్, సంపాదకులు నేటినిజం దినపత్రిక, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, సభ్యులు, బీసీ కమిషన్, పత్తిపాక మోహన్, ఎడిటర్ తెలుగు విభాగం, నేషనల్ బుక్ ట్రస్ట్, ప్రొ. తాటికొండ వెంకటరాజయ్య, (రిటైర్డ్) ఉస్మానియా యూనివర్శిటీ, సదస్సు కన్వీనర్ డా॥ డి.ఎస్. రాజేందర్ సింగ్, ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖైరతాబాద్, సదస్సు డైరెక్టర్ ఎన్. నీరజ, అసోసియేట్ ప్రొఫెసర్ సదస్సు కొ-కన్వీనర్‌డా॥ గంటా జలంధర్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ తదితరులు పాల్గొన్నారు.

**సెమినార్ కన్వీనర్ ప్రిన్సిపాల్** కార్యక్రమ అధ్యక్షులు **డా॥ డి.ఎస్. రాజేంద్రసింగ్** మాట్లాడుతూ... బిఎస్ రాములుగారు విద్యార్థులకు కవులకు ఆదర్శనీయులు. వయస్సు 70లో 20లాగా కనిపిస్తున్న బిఎస్ రాములుగారు విద్యార్థులకు స్ఫూర్తిదాయకం. అదేవిధంగా కవులకు, రచయితలకు వ్యాసకర్తలకు ఆదర్శనీయుడు. వారి అడుగుజాడల్లో పాఠశాల, కాలేజి విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణ, కష్టించే తత్వం అలవర్చుకొని సాహిత్య రంగంలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ఉద్బోధించారు.

**ఘంటా జలంధర్ రెడ్డి** అసోసియేట్ ప్రొఫెసర్ ప్రసంగిస్తూ విద్యార్థిని, విద్యార్థులు బిఎస్‌రాములు గారిని క్రమశిక్షణ కష్టించే మనస్తత్వం జీవితంలో ఎదుర్కొన్న ఆటుపోట్లను ఎదుర్కొన్న తీరును గమనించి ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఒక మారుమూల ప్రాంతంలో జన్మించి రాష్ట్ర స్థాయి పరిధిని దాటి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన చరిత్రకారుడని జలందర్ రెడ్డి వాఖ్యానించారు.

**డా॥ తాటికొండ వెంకటరాజయ్య మాట్లాడుతూ...** బిఎస్ రాములుగారులాంటి నిష్ణాతులు, సరస్వతి పుత్రులు మన తెలంగాణ రాష్ట్రంలో జన్మించిన అతికొద్ది మంది మహనీయులలో ఒకరుగా గుర్తింపబడటం మనందరికి గర్వకారణం. ఇక్కడికి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు సెల్‌ఫోన్‌లు వాడకుండా నిశబ్దంతో ఉండటం గర్వించదగిన విషయమని అందుకు బిఎస్ రాములుగారి సమావేశానికి ఒక మకుటాయమానమని పేర్కొన్నారు. 96 పుస్తకాలు వెలువరించిన బిఎస్ రాములుగారు 100 పుస్తకాలు పూర్తిచేసుకొని శతవత్సరములు నిండుగా జీవించాలని శతవత్సర దినోత్సవ వేడుకల కార్యక్రమానికి నేను హాజరయ్యే అవకాశానికి నోచుకోవాలని ఆశిస్తున్నాను. బిఎస్ రాములుగారి ఇంటికి వెలితే అన్ని పుస్తకాలే దర్శనమిస్తాయని, మాజీ డిజిపి పేర్వారం రాములుగారు ఒక సందర్భంలో మాట్లాడుతూ తనకిష్టమైన బిఎస్ రాములుగారి బతుకుపోరు పుస్తకం చాలా ఇష్టంఅని అయినా అలాంటి పుస్తకాలకు డబ్బులు రాలకపోయినా పాఠకుల హృదయాలలో చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారని తెలిపారు. బిఎస్‌రాములుగారి జీవనశైలి, సరళి, గమనం సాహిత్య రంగాన్ని స్కూల్ సెలబస్‌లో ప్రవేశపెట్టి విద్యార్థులు తమ జీవితాలకు దశ, దిశ, నిర్దేశం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. భాషను అద్భుతంగా వాడుకున్న ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌గారు మరియు సాహిత్య నిష్ణాతులు బిఎస్ రాములుగారు ఇద్దరు కూడా కొన్ని సంవత్సరాల పాటు ఎడతెరిపి లేకుండా సమాలోచనలు చేస్తూ సాహిత్య రంగానికి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు.


ఉస్మానియా యూనివర్సిటి పూర్వ వైస్ చాన్సలర్ **ప్రొఫెసర్ ఎస్.రామచంద్రం** ప్రసంగిస్తూ... బిఎస్ రాములు గారు సామాజిక స్పృహ కల్గిన వ్యక్తి సమాజాన్ని బాగా చదివిన వారు చాలా కష్టపడి పైకి వచ్చిన వారు వాటన్నింటిని పుస్తక రూపంలో పెట్టడం అందరికి సాధ్యం కాదు. ఆయన జీవిత చరిత్ర ఒక పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టితే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సిన్సియారిటీ, హార్డ్‌వర్క్ ఉంటేనే అన్ని బుక్స్ రాసే అవకాశం ఉంటుందని తెలుపుతూ సమాజాన్ని మేల్కొలిపే విధంగా ఇంకా వివిధ అంశాలపై రచనలు కొనసాగించాలని పేర్కొన్నారు.







































**వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ప్రసంగిస్తూ** బిఎస్ రాములుగారి జన్మదినం కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తి దాయకమని వారి జీవితం తెరిచిన పుస్తకం అని అందరికి ఆదర్శప్రాయమని తెలిపారు. నిరంతరం యోగా, ఆంగ్లవిద్యలో దాగిఉన్న అర్థం పరమార్థాన్ని తాటికొండ వెంకటరాజయ్య బిఎస్ రాములు గురించి ఎంతో చక్కగా వివరించారని పేర్కొన్నారు. ఈ నెల 19తేది నుండి 23వ తేది వరకు జరుగుతున్న జన్మదిన కార్యక్రమాలు ఆయనకు వ్యక్తిగతంగా కాకుండా సమాజంలో ఉన్న విద్యార్థులు ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, రచయితలు వివిధ రంగాల్లో ఎదగాలని అభిలశించే వారికి స్ఫూర్తి దాయకమని ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నటువంటి విద్యార్థులు, కవులు, సాహితీవేత్తలు సామాజిక స్పృహ కల్గిన విద్యావేత్తలు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని, పాల్గొని, నేర్చుకోవాల్సినది ఎంతో ఉందని తెలిపారు. ఆయనను విభిన్న కోణాల్లో పరిశీలించాల్సిన అవసరం ఉందని ఒక బహుముఖ ప్రజ్ఞాశాలిగా విభిన్న కోణాల్లో ఒక ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, సనాతమైన ధర్మాన్ని ఆచరిస్తూ ఆనాడు సమాజంలో జరుగుతున్నటువంటి దోపిడి, అసమానతలు పారద్రోలడానికి ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలి విప్లవ మార్గంలో


యూనివర్సిటీలో వారి రచనల మీద ఎంఫిల్, పిహెచ్‌డిలలో పరిశోధనలు జరిగాయి. పీజిలో వారి గురించి పాఠ్యాంశాలు పొందుపరచబడి ఉన్నాయని అన్నారు.


## పత్ర సమర్పణలు:


1. ప్రపంచీకరణ నేపథ్యంలో వేపచెట్టు కథలు – ప్రొఫెసర్ పి. కనకయ్య – డీన్ తెలంగాణ యూనివర్సిటీ.
2. చూపు నవల సింహావలోకనం – డా॥ శ్రీదేవి – తెలుగు శాఖ అధ్యక్షులు – కాకతీయ విశ్వవిద్యాలయం.
3. బీడీ కార్మికుల జీవితాన్ని అద్దంపట్టిన బతుకుపోరు – తిరునగరి దేవకీదేవి – రి. ప్రిన్సిపాల్ – శాప్ డిగ్రీ కళాశాల
4. స్వేచ్ఛనుండి విముక్తి – మానవీయ సంబంధాలు – జ్యోత్స్న ప్రభ – తెలుగు శాఖాధ్యక్షులు, బేగంపేట, మహిళా కళాశాల
5. తేనెటీగలు కథల్లో ఉద్యమ చైతన్యం – డా॥ తండు కృష్ణయ్య – తెలుగుశాఖ అధ్యక్షులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల – నల్గొండ.


## బి.ఎస్. రాములు 70వ జన్మదిన (సప్తతి) ఉత్సవాలు ఐదు రోజులపాటు జరిగిన కార్యక్రమాల్లో భాగంగా ఆవిష్కరింపబడిన పుస్తకాలు









1) నిదానకవి నీరజ కథల సంపుటి 'వాట్సప్ వార్' ను బి.ఎస్. రాములు, జూలూరు గౌరీశంకర్, డా॥ వకుళాభరణం కృష్ణమోహన్‌రావులు ఆవిష్కరించారు.

2) డా॥ మారోజు దేవేంద్ర కథల సంపుటి 'అడుగులు' ను బి.ఎస్. రాములు, డా॥ వకుళాభరణం కృష్ణమోహన్‌రావులు ఆవిష్కరించారు.

3) దయాకర్ రాపోలు తెలంగాణ కావ్యం 'తెలంగాణ జన జీవనం' ను బి.ఎస్. రాములు ఆవిష్కరించారు.

4) బి.ఎస్. రాములుగారి స్వీయ చరిత్ర 'ఒక సృష్టికర్త ఆత్మచింతన' రెండవ ముద్రణను ఎంబిసి ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్ ఆవిష్కరించారు.

5) బి.ఎస్. రాములుగారి 'ప్రేమంటే ఏమిటి – స్నేహం ప్రేమ పెళ్ళి' ఐదవ ముద్రణను నిజాం వెంకటేశం, పత్తిపాక మోహన్‌లు ఆవిష్కరించారు.

6) 'బి.ఎస్. రాములు సాహిత్యం – సాహిత్య సమాలోచన' జాతీయ సదస్సు పత్రాలు గ్రంథాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ డి.ఎస్.ఆర్. రాజేంద్రసింగ్, బి.ఎస్. రాములు, డా॥ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, నిజాం వెంకటేశం, పత్తిపాక మోహన్, ఆవిష్కరించారు.

### సన్మానపత్రాలు

ఐదురోజుల విశాల సాహితి పురస్కారాలు, 70వ జన్మదినం కార్యక్రమాల్లో పలువురు అభిమానులు, సాహితీ, సాంస్కృతిక సంస్థలు బి.ఎస్. రాములుగారిని ఘనంగా సత్కరించాయి. బి.ఎస్.రాములు దంపతుల నిలువెత్తు జ్ఞాపికను కృపాదానం జానపద పీఠం రాష్ట్ర అధ్యక్షులు ప్రత్యేకంగా రూపొందించి అందజేశారు. నేతపై నేసిన బి.ఎస్.రాములుగారి చిత్రపటాన్ని కూడా అందించారు. అనేక పాటలు, కవితలు పాడి వినిపించారు. జ్ఞాపికలుగా, సన్మాన పత్రాలుగా అందజేయడం జరిగింది. ఆహ్వాన సంఘం తరఫున ఘనంగా సత్కరించారు.

ఈ ఐదు రోజుల సదస్సులో భాగంగా పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, ధృవపత్రాలు అందజేయడం జరిగింది. యువ రచయితలకు, సామాజిక కార్యకర్తలకు, వివిధ సేవా రంగాల్లో విశేష కృషి చేసిన బి.ఎస్. రాములు స్ఫూర్తి పురస్కారాలు, ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరిగింది. కొంతమంది సమాచారం అందకపోవడం వల్ల రాలేకపోయారు. వారికి జన్మదిన ఉత్సవాలు పొడిగింపులో భాగంగా జరిగే మరో విశాలసాహితి పురస్కారాల సభలో అందజేయబడుతుందని నిర్వాహకులు తెలియజేశారు. పత్ర సమర్పకులను సముచితంగా సత్కరించి గౌరవించారు.

సెమినార్ సదస్సులో సెమినార్ పత్రాల పుస్తకం తొలి ప్రతిని ఆవిష్కరించడం ఒక గొప్ప విశేషం. సెమినార్ డైరెక్టర్ నిదానకవి నీరజగారి కృషిని ప్రశంసిస్తూ పలువురు అభినందించారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజిలో బీసీ విద్యార్థులు మంథని మధు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, పలువురు విద్యార్థులతో అదేరోజు రాత్రి బి.ఎస్. రాములు జన్మదినం ఘనంగా నిర్వహించి చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తు గురించి, చైతన్యం గురించి బి.ఎస్. రాములు సుదీర్ఘ ప్రసంగం చేశారు. మరుసటి రోజు 24వ తేదీన స్కై ఫౌండేషన్ పద్మారావునగర్‌లో బి.ఎస్. రాములు జన్మదిన వేడుకలను నిర్వహించారు.

పయనిస్తూ ప్రజలల్లో చైతన్యాన్ని మేల్కొల్పడానికి పాటుపడ్డారు. ప్రజలలో ఉన్నటువంటి అనేకమైన ఆచార, వ్యవహారాలను వారిలో ఉన్న అణగారిన భావజాలాన్ని మేల్కొల్పడానికి ఆయన ఒక తత్త్వవేత్తగా ఈ లోకానికి ప్రకటింపబడ్డాడని అన్నారు.

**బైసు దేవదాసు మాట్లాడుతూ...** బతుకంటే బయటకు కనిపించే చీకటి, వెలుగుల సమ్మేళనం అయినప్పటికి అసమానతలను తొలగించడానికి ఆయన చేతిలో ఉన్న సాహిత్యాన్ని ప్రజలకు సులభ రీతిలో ప్రాంతీయ మాండలికాన్ని పొందుపరుస్తు చేసిన రచనలు చాలా ప్రభావితం చూపాయి. ఎందరో కవులు, రచయితలు ఆదర్శంగా తీసుకొని తమతమ కళల ద్వారా ప్రజలను మేల్కొలిపే ప్రయత్నం చేశారు. ఇప్పుడు మనందరం కొలుస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర తల్లి రూపశిల్పి బిఎస్ రాములు గారే కావడం మనందరి అదృష్టం. బీడీలు చుట్టి ఒక ఉపాధ్యాయునిగా, వార్డెన్‌గా ఉద్యోగబాటలో పయనిస్తూ వివిధ ప్రాంతాలలో పర్యటించి వివిధ వర్గాల ప్రజల జీవన విధానాలను ఆకళింపు చేసుకుని దళిత, వెనుకబడిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్‌గా ఏర్పడ్డ సందర్భంగా వివిధ ప్రాంతాలలో పర్యటించి బీసీలలో ఉన్న అసమానతలను తొలగించుటకు ఆర్థికంగా అణగారిన కొన్ని కులాలను బీసీలో చేర్చి ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపడం విశేషమన్నారు.

**డా॥ పత్తిపాక మోహన్** మాట్లాడుతూ... సాహిత్యాన్ని అనునిత్యం పరిశోధిస్తూ సమాజంలో జరుగుతున్న అసమానతలు తొలగిపోవాలని పీడింపబడకుండా ఉండాలని పీడించేవాళ్లు ఉండకూడదని తపన పడ్డారు. బిఎస్ రాములుగారికి సాహిత్యం, సమాజం రెండు తనకు కళ్ళలాంటివని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు వారు కలిసి ఉన్న సందర్భంగా తెలంగాణలో నీళ్ళు, నిధులు, నియామకాలు భాషా, సాంస్కృతులపై దాడులు జరిగిన సందర్భాన్ని గుర్తెరిగి తెలంగాణ రాష్ట్ర సాధనకై ఎన్నో రచనలు చేశారు. నేలలోంచి పుట్టినవాడు కాబట్టి నిలబడి, కలబడి సమాజాన్ని మేల్కోలిపే దిశలో తనవంతు కృషిగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, అణగారిన జాతుల పట్ల వారికున్న జరుగుతున్న అన్యాయాన్ని రచనల రూపంలో కోపాన్ని ప్రదర్శించారు. దళిత రచయితల మేధావుల సంఘం స్థాపించి తనతోటి వారితోపాటు కొత్తవారితో పాటలు రాయించడం, ప్రోత్సహించడం చేశారు. విశాల సాహిత్య అకాడమి ద్వారా రచనలు ప్రోత్సహిస్తూ కొత్తవారికి అవకాశం కల్పించారు. ఆయన యొక్క ఆలోచన విధానం రచనలలో సంపూర్ణంగా కన్పించడానికి తనవంతుగా కృషి చేస్తున్నారని అన్నారు.

కార్యక్రమ ముఖ్య అతిథి **ఆచార్య కొలకలూరి ఇనాక్** మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరుకూడా తనకంటే వయస్సులో చిన్నవారే కాబట్టి వారందరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఈరోజు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, ఖైరతాబాద్ డిగ్రి కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిఎస్ రాములుగారి 70వ జన్మదినోత్సవ సప్తతి ఉత్సవాల సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులందరూ ఎన్నో విషయాలు నేర్చుకునే గొప్ప అదృష్టం కల్గిందని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా బిఎస్ రాములుగారు 30 సంవత్సరాలుగా వకుళాభరణం కృష్ణమోహన్‌రావులతో పరిచయం ఉందని వారు బీసీల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. సామాన్య స్థితి నుంచి ఉన్నత స్థితి వరకు ఎన్నో సాధక భాదకాలను, ఆటుపోట్లను, కష్టనష్టాలను ఎదుర్కొని అలుపెరుగని యోధునిగా తనయొక్క జీవిత గమనాన్ని కొనసాగించారు. ఆర్ఎస్ఎస్ ఐడియాలజి నుంచి స్ఫూర్తి పొంది సమాజంలో జరుగుతున్న సాంఘిక, ఆర్థిక అసమానతలు సహించలేక తన ఉద్యోగాన్ని సైతం తోసిరాజని వామపక్ష భావజాలంతో ముందుకు నడిచి విప్లవ సాహిత్యాన్ని ప్రజలకు పరిచయం చేసి సమాజ మార్పునకు నాంది పలికారు. చిన్న కులాలు, అణగారిన కులాల జీవితాలలో ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు కుటుంబ పరిస్థితులను స్వయంగా పరిశీలించి పరిష్కార దిశగా రచనల రూపంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకునే విధంగా తనవంతు కృషి చేశారు. ఇలాంటి సాహిత్యాన్ని బిఎస్ రాములు లాంటి వారు తప్ప ఇతరులకు సాధ్యంకాదు. సమాజం బాగుపడాలని ఇది సరిపోదు ఇంకా ముందుకు సాగాలని తపన కల్గిన మహోన్నతుడని కొనియాడారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ప్రముఖులను బిఎస్ రాములు కొలకలూరి ఇనాక్, ఎస్. రామచంద్రం, వకుళాభరణం కృష్ణమోహన్ రావు, పత్తిపాక మోహన్, డిఎస్ రాజేంద్రసింగ్, గంటా జలంధర్‌రెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఆగస్టు 21, 22 రెండు రోజుల జాతీయ సదస్సులో భాగంగా **21వ తేది మధ్యాహ్నం** జరిగిన సమావేశంలో అధ్యక్షులు **ఆచార్య సూర్య ధనంజయ్** (తెలుగు శాఖ అధ్యక్షులు, ఓ.యు.) పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సూర్య ధనుంజయ్ మాట్లాడుతూ ఎక్కడైతే అసమానతలు ఉంటాయో అక్కడ బిఎస్ రాములుగారు కనబడతారు. తెలంగాణ వలస, దోపిడి, యాన, అసమానత ఎక్కడైతే కనబడుతుందో అక్కడ మేలుకొలుపుకు నాందిగా వారి రచనలు ఉంటాయని తెలిపారు. తెలంగాణలో ఇలాంటి మేధావి జన్మించడం ఈ ప్రాంతవాసులు చేసుకున్న పుణ్యమని ఆమె పేర్కొన్నారు. ఉస్మానియా

## ప్రపంచీకరణ నేపథ్యంలో వేపచెట్టు కథలు – ప్రొఫెసర్ పి. కనకయ్య

తనకు అప్పగించిన అంశంలోని పత్ర సమర్పణ గావిస్తూ విశ్లేషించారు. బిఎస్ రాములుగారు సామాజిక తత్వవేత్త అయినందున సమాజంలోని వివిధ వర్గాల అణగారిన కులాల దోపిడిని తన రచనల ద్వారా ప్రజలను మేల్కొలిపారు. బిఎస్ రాములు తన రచనల ద్వారా 24 సంవత్సరాల క్రితం వేపచెట్టు కథలు రాసి, ప్రచురించి సాహితీవేత్తలకు సమాజ స్పృహను పరిచయం చేశారు. బుద్ధుడి బోధించిన ధర్మం శరణం గచ్ఛామి అందరికి ఆదర్శప్రాయమైనదని వారు పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులందరూ బిఎస్ రాములుగారి రచనలను తప్పకుండా చదివి స్ఫూర్తి పొందాలని భవిష్యత్‌లో మంచి సాహితీవేత్తలుగా రూపొందాలని కోరారు.

## "చూపు" నవల సింహావలోకనం – డా॥ వేలూరి శ్రీదేవి

**డా॥ వేలూరి శ్రీదేవి** తనకు అప్పగించిన అంశంలోని పత్ర సమర్పణ గావిస్తూ బిఎస్ రాములు చూపు నవల సింహావలోకనం విశ్లేషించి అందులోని వివిధ అంశాలను సోదాహరణంగా వివరించారు. బిఎస్ రాములు కారణ జన్ములని ఈ సమాజంలోని ఆర్థికంగా, సామాజికంగా అణగారిన వివిధ వర్గాల కులాల ప్రజలలో చైతన్యం తేవడానికి చేసిన రచనలు ఎంతో దోహదం చేశాయన్నారు. ఆమె ఈ సందర్భంగా ఒక సినీ కవి రాసిన పుట్టిన రోజు పండగే అందరికి, పుట్టింది ఎందుకో తెలిసేది ఎందరికి... అని భావవ్యక్తికరణను ప్రస్ఫుటింపజేశారు. లోకంలో ఎంతో మంది పుడుతూ, గిడుతూ ఉంటారు కాని జీవిత పరమార్థం తెలుసుకొని బ్రతకడమే కాకుండా జీవించడమే అసలైన జీవితం అని బిఎస్‌రాములుగారి జీవన గమనం మనకు సోదాహరణంగా సాక్ష్యాత్కారమౌతున్నది. ఈ చూపు నవల సింహావలోకనంకు సంబందించి ఎన్నో సార్లు సమావేశాలు నిర్వహించారు. సామాజిక నేపథ్యం కుటుంబాలలో ఉన్న స్త్రీల పాత్రల నేపథ్యంలో 50శాతం కన్నా అధికంగా స్త్రీల మధ్యన చర్చలు సాగాయి. ప్రతికూల అంశాలను అనుకూల అంశాలుగా మలచుకొని తన జీవిత యాత్రను విజయ యాత్రగా కొనసాగిస్తూరని అన్నారు.

## బీడీ కార్మికుల జీవితాన్ని అద్దంపట్టిన బతుకుపోరు – తిరునగరి దేవకీదేవి

**తిరునగరి దేవకీదేవి** పత్ర సమర్పణ గావిస్తూ బతుకుపోరు నవలను విశ్లేషించారు. ఇక్కడ ఉన్న విద్యార్థిని విద్యార్థులలో అధిక భాగం గ్రామీణ ప్రాంతాలనుంచి ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యంనుండి వచ్చినవారే. కాబట్టి వారందరూ బిఎస్ రాములు గారు రచించిన బతుకుపోరు నవలను పూర్తిగా చదివి ఆకలింపు చేసుకొని బావి జీవితాన్ని తమకు అనుకూలంగా మలచుకోవాలని కోరారు. తెలంగాణలోని ఎందరో సాహితీవేత్తలు దాశరథి రంగాచార్య, వట్టికోట అల్వార్, గూడ అంజయ్య, ముదిగంటి సుజాత రెడ్డి, తదితరులు తమ రచనల ద్వారా సమాజాన్ని మేల్కొలిపారు. బిఎస్ రాములు బ్రతుకుపోరు నవలలో పేర్కొన్న విధంగా ఇతరుల తెలంగాణ ప్రాంతంలో బీడీ కార్మికుల ఇళ్ళు చాలా ఇరుకు. ప్రొద్దున లేచింది మొదలు చివరి వరకు బీడీలు చుడుతూ ఇతరుల సాహాయాన్ని తీసుకునేవారు. సమయం దాటిన తర్వాత పని చేసినప్పటికి డాల్‌గంప ద్వారా అదనంగా బీడీలు చుట్టినప్పటికి ఎలాంటి అదనపు సొమ్ము ఇవ్వబడదు. ఆ సందర్భంగా నారాయణ అనే వ్యక్తి అన్యాయాన్ని తట్టుకోలేక ఎదిరించిన సందర్భాన్ని రచయిత కళ్లకు కట్టినట్లుగా చూపించారు. స్త్రీలలో ఎంతో చైతన్యం పెల్లుబికిన సందర్భాన్ని వివరించారు. లక్ష్మి తనదగ్గరున్న డబ్బును పెళ్ళికొరకు ఇచ్చి ఆదుకున్నది. తన చిన్న కొడుకుకు సరైన దుస్తులు లేక స్నానం చేయించడానికి కూడా సమయం లేని పరిస్థితి. ఎక్కదీపం పొట్టుపొయ్యి ఆనాటి సమాజంలో అమలులో ఉన్న పరిస్థితులు అయినప్పటికి కృషి పట్టుదల ఉండి బిఎస్ రాములు లాంటి వారు సమాజంలో చైతన్యాన్ని తీసుకువచ్చారు అని విశ్లేషించారు.

## తేనెటీగలు కథల్లో ఉద్యమ చైతన్యం – డా॥ తండు కృష్ణయ్య

డా॥ తండు కృష్ణయ్య– తేనెటీగలు కథల్లో ఉద్యమ చైతన్యం– పత్ర సమర్పణ గావిస్తూ సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని అక్రమాన్ని దోపిడి వ్యవస్థను అడ్డుకోవడానికి అందరు ఐకమత్యంతో ఎదిరించి పోరాడి సాధించుకోవాలని తమ రచనల ద్వారా బిఎస్ రాములు పేర్కొన్నారు. అందుకు ఉదాహరణగా తేనెటీగలు












































కథల్లో ఉద్యమ చైతన్యం ప్రస్ఫుటించిందని సమావేశకర్త కమల సుధారాణి ఆవిష్కరించారు.

## మధ్యాహ్న భోజన విరామానంతరం...

డా॥ నందిని సిధా రెడ్డి, ఛైర్మన్, తెలంగాణ సాహిత్య అకాడమి అధ్యక్షులు – ప్రొఫెసర్ పి. కనకయ్య (డీన్ – తెలంగాణ యూనివర్సిటీ)లు పాల్గొన్నారు.

**కార్యక్రమ అధ్యక్షులుగా డా॥ నందిని సిధా రెడ్డి, ఛైర్మన్, తెలంగాణ సాహిత్య అకాడమి అధ్యక్షులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ...** జాతీయ నిర్మాణం భావాల ద్వారా వ్యాప్తం చేస్తు అక్షరాల రూపంలో ప్రజలకు బిఎస్ రాములు బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా తనయొక్క భావా స్వేచ్ఛను అందించారు. ఒక మామూలు కుటుంబంలో జన్మించి ఎన్నో ఆర్థికపరమైన కష్టాలను ఎదుర్కొని చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయినప్పటికి తన తల్లి అందించిన ధైర్యంతో తన జీవితాన్ని కొనసాగించిన గొప్ప సామాజిక వేత్త. ఒక వార్డెన్‌గా, ఉపాధ్యాయునిగా ఉద్యోగం కొనసాగించి అణగారిన వర్గాల ప్రజలయొక్క అభ్యున్నతికి పాటుపడిన గొప్ప తత్వవేత్త బిఎస్ రాములు అని అన్నారు. తాను రచించిన పాలు, వేప చెట్టు, బ్రతుకుపోరు లాంటి సామాజిక స్పృహ కల్గిన రచనలను ప్రజలకు అందించి చైతన్యాన్ని రగిలించిన గొప్ప మేధావి. బిఎస్ రాములు ప్రేరణతో విద్యార్థులు తమ విద్యార్థులు అందుకు తమ వంతు కృషి చేయాలని అన్నారు.

## పత్ర సమర్పణలు..

1. తెలంగాణ సామాజిక అంతరంగ శోధన. ఇల్లు – వాకిలి కథలు – ప్రొఫెసర్ దార్ల వెంకటేశ్వరరావు – స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ.
2. కాలంతోపాటు నడిచిన కథకుడు బి.ఎస్. – సంగిశెట్టి శ్రీనివాస్ – ప్రముఖ తెలంగాణ పరిశోధకులు.
3. జీవనయానం – సామాజిక వాస్తవికత – డా॥ విద్యావతి – పూర్వ తెలుగు శాఖాధ్యక్షులు రెడ్డి కళాశాల.
4. బి.ఎస్. కథల్లో మహిళలు – చైతన్యం – అనిశెట్టి రజిత, ప్రముఖ రచయిత్రి.
5. విప్లవ దృక్పథంలోంచి బహుజన దృక్పథంలోకి బి.ఎస్. పయనం – డా॥ పగడాల నాగేందర్ – అసిస్టెంట్ ప్రొఫెసర్ నిజాం కళాశాల.
6. కాలం తెచ్చిన మార్పు – వస్తు వైవిధ్యం – డా॥ మొయిలి శ్రీరాములు, జవహర్ నవోదయ విద్యాలయం, సమస్తాపూర్, బిహార్.

# తెలంగాణ సాహితీ మేరునగధీరుడు-బి.ఎస్.రాములు

"మానవ సంబంధాల్లో, ఉద్యమాల్లో, కుల వ్యవస్థలో మార్పులు ఆశించి రాసిన కథలివి. సమాజాన్ని మార్చాలనుకునే రచయితలకు, పాఠకులకు ఈ కథలు కొడవలి కంటే పదునైన ప్రశ్న గుర్తులు. స్పష్టమైన మార్గదర్శకాలు మహోన్నత సమాజ నిర్మాణం కోసం ఉదాత్తీకరిస్తూ పాఠకుల్ని చైతన్యవంతులను చేసే ఉత్తమకథలు. అటువంటి కథలు రాసిన రాములుగారి కథలను మామూలు తూనిక రాళ్ళతో కొలువలేము".

**– సదానంద శారద**

సదానంద్ శారద గారన్నట్లు ఏ తూనిక రాళ్ళతో కొలవలేని ఒక అరుదైన తెలంగాణ సాహితీవేత్త బి.ఎస్.రాములు. కవిగా, రచయితగా, విమర్శకుడిగా, సంపాదకుడిగా, సామాజిక తత్వవేత్తగా సాహిత్యానికి ఎనలేని సేవ చేసిన సారస్వత మూర్తి. అనేక ఉద్యమాలలో పాల్గొని ఉద్యమ జీవితంలోని ఆటుపోట్లను కథలుగా మలచిన విభిన్న కథకుడు. 70 ఏళ్ళ వయసులో నిరంతర చైతన్యశీలిగా తన రచనా వ్యాసంగాన్ని అప్రతిహతంగా కొనసాగిస్తున్న బహుముఖ ప్రజ్ఞాశాలి, నిరంతర శ్రామికుడు బి.ఎస్.రాములు. తను ప్రత్యక్షంగా చూసిన అనేక అంశాలను వాస్తవికతతో కథలుగా మలచిన ధీశాలి. యాభై ఏళ్ళ తెలంగాణ సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉద్యమ పరిణామాలన్నింటిని తన కథల్లో రికార్డ్ చేసిన వైతాళికుడు బి.ఎస్.రాములు గారి కథలు చదివితే యాభై ఏళ్ళ తెలంగాణ సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉద్యమ పరిణామాలన్నింటిపై స్థూలంగా మనకు ఒక అవగాహన కలుగుతుంది అనడంలో అతిశయోక్తి లేదు.

సామాజిక చరిత్రను చెప్పటానికి కథను మాధ్యమంగా చేసుకున్న భారతీయ రచయితల్లో హిందీ రచయిత ప్రేమ్‌చంద్ తర్వాత బి.ఎస్.రాములును పేర్కొనవచ్చు. రచయితకు సామాజిక బాధ్యత ఉంది అనడానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన వ్యక్తి బి.ఎస్.రాములు. వాస్తవికత, సామాజికత రెండుకళ్ళుగా రచనలు చేయడమే కాకుండా, తెలంగాణలో ఎన్నో కథావర్క్‌షాప్‌లను నిర్వహించి, కథా రచన ఎలా చేయాలి అన్న అంశంపై కథలబడి అనే ప్రత్యేక పుస్తకాలను వెలువరించి ఎందరో రచయితలను తయారు చేసిన ఘనత బి.ఎస్.రాములు గారిదే. రచయితలను తయారు చేయడమే కాకుండా 'విశాల సాహితి' సంస్థ ద్వారా అనేక ఉత్తమ రచనలకు పురస్కారాలిచ్చి ప్రోత్సహించిన వ్యక్తి. రచయితలకు రచనలు చేయడం సులభమే కాని వాటిని పుస్తకరూపంలో తేవడం ఆర్థిక కారణాల దృష్ట్యా కష్ట సాధ్యం. ఈ విషయాన్ని గమనించి బి.ఎస్.రాములు గారు తమ విశాల సాహిత్య అకాడమీ ద్వారా ఎందరి రచనలనో పుస్తకాలుగా తీసుకొచ్చి ఔత్సాహిక రచయితలకు అండగా నిలిచారు.

బి.ఎస్.రాములుగారి సాహిత్య సేవలో మరో కలికితురాయి జిల్లా కథా సంపుటాలు. ఏ రచయిత తన కథల్లో మొత్తం సమాజాన్ని చిత్రించలేకపోవచ్చు. ఆ జిల్లాకు చెందిన పది మంది రచయితల కథలను ఒక దగ్గర చేర్చినప్పుడు. ఒక సమగ్రత కన్పిస్తుంది. ఈ సమిష్టి కృషి వల్ల దాదాపు 50 ఏళ్ళ సామాజిక పరిణామాలు అవగతం అవుతాయి. అందువల్ల ఈ జిల్లా కథాసంపుటాల ఆవశ్యకత ఎంతో ఉంది అన్న ఆలోచనతో దూరదృష్టి తో ఈ జిల్లా కథాసంపుటాలను వెలువరించడం జరిగింది. ఒక్క కరీంనగర్ జిల్లాకథా సంపుటాలు 5 భాగాలుగా వెలువడింది. ఇవి తరువాత తరాలకు ఉపయుక్త గ్రంథాలుగా నిలిచాయి. అయితే ఈ జిల్లా కథా సంపుటాలు విరివిగా రావలిసిన అవసరం ఉందని దానికి ఇతర రచయితలు కూడా పూనుకోవాలని చెప్పడం అతని దూరదృష్టికి నిదర్శనంగా చెప్పవచ్చు.

కథకుడిగా సామాజిక ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని కథారచన చేసిన విశిష్టకథకుడు బి.ఎస్.రాములు. దాదాపు 13 కథాసంపుటాలను వెలువరించారు.

1. పాలు 2. స్మృతి 3. పాలు ఇతర కథలు 4. అడవిలో వెన్నెల 5. వేపచెట్టు 6. తేనెటీగలు 7. బతుకుపయనం 8. మమతలు మానవసంబంధాలు 9. ఇల్లువాకిలి 10. కాలం తెచ్చినమార్పు 11. గెల్చుకున్న జీవితం 12. చికాగోలో నానమ్మ 13. స్వేచ్ఛనుండి విముక్తి మెదలైనవి. వీరి కథలు జర్నీఆఫ్‌లైఫ్, వాల్యూస్ అనే పేరుతో ఇంగ్లీషులోకి అనువదించబడ్డాయి.

విప్లవోద్యమంలో స్వయంగా పనిచేసిన వ్యక్తి కావడం వల్ల, ఉద్యమంలో పనిచేసిన వ్యక్తుల కష్టాలను, కన్నీళ్ళను, వారి కుటుంబంలో నెలకొన్న దైన్యాన్ని వారి కుటుంబాలపై కొనసాగే పోలీసుల దౌర్జన్యాలను కళ్ళకు కట్టినట్లు స్మృతి మొదలైన సంపుటాల్లోని కథల్లో చిత్రించారు.

విప్లవోద్యమం తర్వాత దళిత, బహుజన ఉద్యమ నేపథ్యంలో అనేక కథలు వ్రాశారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ధ్వంసమవుతున్న కులవృత్తుల గురించి, ఏర్పడుతున్న కొత్తవృత్తుల గురించి బతుకుపయనం, వేపచెట్టు కథలు వివరిస్తాయి. కాలంతోపాటు మానవసంబంధాల్లో, కుటుంబ సంబంధాల్లో సంభవిస్తున్న మార్పులను గురించి మమతలు– మానవ సంబంధాలు సంపుటి వివరిస్తుంది. ఈ గ్రంథం తెలుగు విశ్వవిద్యాలయం వారి ఉత్తమ కథా సంపుటి బహుమతిని అందుకుంది.

కాలంతోపాటు మారుతున్న సామాజిక పరిణామాలను సమీక్షించుకుంటూ 107 పేజీలకు పైగా పీఠికతో వెలువడిన అడవిలో వెన్నెల ఉద్యమ కథల సంపుటి చాలా ప్రత్యేకమైంది.

చేనేత వృత్తుల వారి జీవన పయనాన్ని వివరించే కథల సంపుటి బతుకు పయనం అమెరికాలో స్థిరపడిన తొలితరం తెంగాణ వాసుల జీవన విధానాన్ని, ఆలోచనా సరళిని వివరించే కథా సంపుటి "చికాగోలో నానమ్మ" మహిళా సాధికారికతను వివరించే సంపుటి "గెలుచుకున్న జీవితం" 55 ఏళ్ళ సామాజిక పరిణామంతో వచ్చిన మార్పులను తెలియజేసేదే కాలం తెచ్చిన మార్పు.

తెలంగాణ ఉద్యమ కాలంలో కొత్తతరం ఆలోచనలను, అనుభవాలను వర్తమాన మానవ సంబంధాలను వివరించే సంపుటి "స్వేచ్ఛనుండి విముక్తి" ఈ విధంగా బి.ఎస్.రాములు గారి కథా సంపుటాలు 55 ఏళ్ళ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరిణామాలకు నిలువెత్తు నిదర్శనాలుగా నిలుస్తున్నాయి. బి.ఎస్ కథల్లో మహిళా చైతన్యం తొణికిసలాడుతుంది. ఆయన కథల్లోని స్త్రీ పాత్రలు అట్టడుగు వర్గాల వారైనా, ఉన్నతస్థాయి వారైనా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారు.

మనిషి జీవితంలో ఎన్నో కష్టాలు, కన్నీళ్ళు కానీ వాటన్నింటిని తట్టుకుని జీవితాన్ని గెలుచుకోవడమే మనిషి బ్రతుకుకు సార్థకత అని ఆయన కథలు నిర్దేశిస్తాయి. బి.ఎస్ కథలు ఆశావాదాన్ని, మానవీయ విలువలను ప్రభోదిస్తూ కొత్త వెలుగుల వైపు దారి చూపుతాయి.

తెలంగాణలో ఆంధ్రపాలకుల వల్ల ఆంధ్రభాష రాజ్యమేలుతున్న కాలంలో తెలంగాణ భాషలో రచనలు చేసిన వ్యక్తివారు. తెలంగాణ భాషను, యాసను తెలంగాణలో అట్టడుగు ప్రజల గోసను తన కథల్లో చిత్రం కట్టించారు. తెలంగాణ ప్రజల జీవన విధానానికి, తెలంగాణ సంస్కృతికి వారి కథలు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయి. మరుగున్న పడిపోతున్న తెలంగాణ సామెతలు పలుకుబళ్ళు, జాతీయాలతో తన కథలను సుసంపన్నం చేయడం ఆయన రచనా శిల్పం విశిష్టత.

నవలాకారుడిగా:– నవలాకారుడిగా బి.ఎస్.రాములు గారిని ప్రత్యేక ముద్ర. సమకాలీన అంశాలను నవలలుగా మలచడంలో ఆయన అందెవేసిన చేయి. ఆయన రచించిన 1.బతుకుపోరు 2. జీవనయానం 3.చూపు నవలలు ప్రత్యేకంగా ఎన్నదగినవి.

బీడీ కార్మికుల జీవితాలకు అద్దం పడుతు 1982లో బి.ఎస్.రాములు రచించిన నవల– బతుకుపోరు. 1998లో వచ్చిన జీవనయానం నవల 1980 నుంచి 98 వరకు దాదాపు ఇరవై ఏళ్ళ సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక పరిణామాలన్నింటిని వివరిస్తూ, మానవ సంబంధాలు, కుటుంబ సంబంధాలు, వివాహ సంబంధాల్లో వచ్చిన మార్పులను తెలుపుతుంది. రెండు తరాల మధ్య ఉన్న వైరుధ్యాలను వివరిస్తుంది. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో వచ్చిన నవల 'చూపు'. ఇది మూడు తరాల కథ. ఇది దాదాపు 50 ఏళ్ళ సామాజిక పరిణామాలను వివరిస్తూ బి.ఎస్.రాములు గారి దార్శనికతకు ఈ నవల ఒక నిదర్శనంగా చెప్పవచ్చు.

బి.ఎస్.రాములు – పీఠికలు:– ఏ పుస్తకానికైనా ముందుమాట ముఖచిత్రం వంటిది. ఆ పుస్తకంలోని మొత్తం సామాజిక నేపథ్యం గురించి విశ్లేషిస్తూ ఒక సుదీర్ఘమైన ముందుమాట ఉంటే ఆ పుస్తకం మరింత సమగ్రంగా ఉంటుంది అంటారు. బి.ఎస్.రాములుగారు ముందుమాట ప్రాముఖ్యతను గుర్తించిన వారు కనుకనే తన గ్రంథాలన్నింటికి విపులమైన, విలువైన ముందుమాటలతో ఒక సమగ్రతను తీసుకొచ్చారు. ఈ దృష్టితో చూసినప్పుడు బి.ఎస్.రాములుగారి పీఠికలన్ని ప్రత్యేకమైనవే. బి.ఎస్. రచనల్ని ఒక వైపు ఈ ముందుమాటలు మరోవైపు అని చెప్పవచ్చు. సమాజం పట్ల పూర్తి అవగాహనతో, తరువాతి తరాలకు ఉపయోగపడే విధంగా, దార్శనికతతో సమగ్రతతో, కొత్త అవట్‌లుక్‌తో వీరి ముందుమాటలు సాగుతాయి. విశాల సాహిత్య అకాడమీ ప్రచురణలో వెలువడిన భారతీయ సాహిత్యం తెలుగుకథలు మొదటి సంపుటి గ్రంథంలో బి.ఎస్. రాములు వ్రాసిన "సాహిత్యంలో సామాజికాన్వేషణ" అన్న ముందుమాట ఆయన పీఠికలన్నింటిలో మకుటాయమానమైనది అని చెప్పవచ్చు అదేవిధంగా అడవిలో వెన్నెల కథా సంపుటికి వ్రాసిన 107 పేజీల పీఠిక విశిష్టమైనది.

తెలంగాణ ఉద్యమ సందర్భంలో వ్రాసిన రచనలు:– బి.ఎస్ రచనల్ని ఒకవైపు ఈ ఉద్యమ సందర్భంగా మరియు తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆయన రచించిన దాదాపు 20 పుస్తకాలన్ని ఒకవైపు అని చెప్పవచ్చు. ఉద్యమ కాలంలో స్వయంగా ఉద్యమంలో పాల్గొని తెలంగాణ ఆవశ్యకతను గురించి అనేక పుస్తకాలను వ్రాశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగంగా తెలంగాణ భాష పునర్‌నిర్మింప బడాలని, తెలంగాణ భాషకు ఒక కొత్త వ్యాకరణం రాయాలని ఆకాంకిస్తూ తెలంగాణ భాష తీరుతెన్నులు, ఆవశ్యకతను వివరిస్తూ, ఏకంగా "తెలంగాణ భాష" అనే పుస్తకం వ్రాయడం జరిగింది. ఈ గ్రంథం అందరికి ఉపయుక్త గ్రంథమైంది. బి.ఎస్.రాములు గారి రచనల్లో పేర్కొనదగిన మరో గ్రంథం "తెలంగాణ వాచకాల విశిష్టత" ఈ పుస్తకం గురించి ఎంత చెప్పిన తక్కువే. స్కూల్లో చదివే పిల్లలకు తెలుగు వాచకాలను కొత్తగా ఎలా రాయాలి. దాని ఆవశ్యకత ఏంటీ అన్న విషయాన్ని చాలా కొత్త అవట్‌లుక్‌తో రాయడం జరిగింది. ఈ పుస్తకం చాలా జనాదరణ పొందింది అనడంలో అతిశయోక్తిలేదు. ఈ విధంగా ఆయన బంగారు తెలంగాణ నిర్మాణంలో తనవంతు కృషిగా అనేక గ్రంథాలను వ్రాయడం జరిగింది.

తెలంగాణ తల్లి రూపకర్త: తెలంగాణ తల్లి రూపకర్త కాన్సెప్ట్ అండ్ డిజైనర్‌గా బి.ఎస్ రాములుగారు తెలంగాణ చరిత్రలో శాశ్వత కీర్తిని సంపాదించుకున్నారు. తెలంగాణ తల్లి రూపకల్పన విషయంలో అనేక విధాలుగా ఆలోచించి, ఎందరితోనో చర్చించి చివరకు తాత్వి కంగా, సైద్ధాంతికంగా, సాంస్కృతికంగా చిరకాలం నిలిచే ప్రతీకగా నేటి తెలంగాణ తల్లిని రూపొందించడం బి.ఎస్.రాములుగారి బహుము ఖీన ప్రతిభకు నిదర్శనంగా చెప్పవచ్చు. తెలంగాణ తల్లిని రూపకల్పన చేసిన సందర్భంగా బి.ఎస్.రాములు గారికి ముఖ్యమంత్రి కే.సి.ఆర్ గారు స్వయంగా బంగారు కడియంతో సన్మానించడం ఒక చారిత్రక సందర్భంగా చెప్పవచ్చు.

తెలంగాణ రాష్ట్ర తొలి బి.సి. కమీషన్ ఛైర్మన్‌గా: తెలంగాణ జీవనంలో మమేకమై, తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని సంస్కృతిని ప్రతిబింబిస్తూ రచనలు చేసి తెలంగాణలోని అనేక ఉద్యమాల్లో భాగమై బంగారు తెలంగాణ నిర్మాణం కోసం నిరంతరం శ్రమించే తెలంగాణ ఉద్యమశీలి, సాహితీ దిగ్గజం బి.ఎస్.రాములు గారిని రాష్ట్ర ప్రభుత్వం 23 అక్టోబర్ 2016 సం॥లో తెలంగాణ రాష్ట్ర తొలి బి.సి. కమీషన్ ఛైర్మన్‌గా నియమించింది. బి.సి. కమీషన్ ఛైర్మన్‌గా ఉండి కూడా ఆయన తన సాహితీ వ్యవసాయాన్ని మానలేదు. బి.సి. కులాలకు సంబంధించి బి.సి. నోట్‌బుక్ మొదలైన అనేక గ్రంథాలను వెలువరించడం జరిగింది. ఆయన నిరంతర చైతన్యానికి ఇది ఒక నిదర్శనమే.

ముగింపు: అక్షరాన్ని ఆయుధంగా మలచుకుని అనేక రచనలు చేస్తు లక్షల అభిమానులను సంపాదించుకున్న సాహితీ కృషీవలుడు. కథకుడిగా, నవలాకారుడిగా, సంపాదకుడిగా, ఉద్యమకారుడిగా, సిద్ధాంతకర్తగా, బి.సి. కమీషన్ ఛైర్మన్‌గా తన ప్రతిభను బహుముఖాలుగా విస్తరించిన బహుముఖ ప్రజ్ఞాశాలి. సమకాలీన రచయితల్లో ఎవ్వరితోనూ పోల్చలేని విశిష్ట సాహితీవేత్త. ఆయనకు అయనే సాటి. విత్తు నుంచి విశ్వం దాకా ఎదిగిన సాహితీ దిగ్గజం బి.ఎస్.రాములు. గత 55 సంవత్సరాలుగా రచనలు సాగిస్తున్న నిత్య కృషీవలుడు. ప్రతి మనిషికి బతుకు అంటే ఒక పోరాటం. ఈ పోరాటంలో ఎన్ని కష్టాలు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొని జీవితాన్ని గెలుచుకోవాలనే ఆశావహ దృక్పథంతో వీరి రచనలు సాగుతాయి. వీరి రచనలపై ఆయా విశ్వవిద్యాలయాల్లో ఆరు ఎంఫిల్ మరియు ఒక పి. హెచ్.డి పరిశోధనలు జరిగాయి ఇంకా జరుగుతున్నాయి. 70 ఏళ్ళ వయసులో పసిపాలాంటి మనసుతో పెదవిపై వాడని చిరునవ్వుతో, గుండెల నిండా ఆత్మీయతతో నిరాడంబరంగా ఉండే బి.ఎస్.రాములు గారు ఎదిగిన కొద్ది ఒదిగి ఉండమనే సూక్తికి నిలువెత్తు నిదర్శనం. మనలో ఎందరో సృజనకారులు జీవితం మొత్తాన్ని ఒక పుస్తకానికో లేక రెండు పుస్తకాలకో పరిమితం చేస్తున్నారు. సృజన నిరంతరం జీవితంలో ఒక భాగమై కొనసాగాలి దానికి పరిమితి లేదు అంటూ 70 ఏళ్ళ వయసులో వంద పుస్తకాలకు చేరువైన బి.ఎస్.రాములు నేటి తరం సృజనకారులందరికి ఒక ఆదర్శం అని చెప్పవచ్చు. గతాన్ని విశ్లేషిస్తూ, వర్తమానాన్ని నడిపిస్తూ, భవిష్యత్తును నిర్దేషిస్తూ కొనసాగుతున్న బి.ఎస్.రాములు. నేటి తరానికి దిక్సూచి, ముందు తరాలకు మార్గదర్శి. తెలంగాణ సాహిత్యంలో చెరగని ముద్ర వేసిన తెలంగాణ సాహితీ మేరునగ ధీరుడు బి.ఎస్.రాములు.




**– యన్. నీరజ**
*9908948649*


జీవితంలో ఎంతో నేర్చుకోవాలని వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని ఉద్బోదించారు. విశాల సాహితీ అకాడమిని స్థాపించి యువ రచయితలకు మార్గదర్శకులయ్యారు. ఎంతోమంది ప్రేరణ పొంది సమాజ హితం కొరకు తమదైన శైలిలో రచనలు సాగించి ఎన్నో పుస్తకాలను అందించారు. విద్యార్థులు తమ రచనల ద్వారా సమాజ అభివృద్ధికి పాటుపడుతూ హృదయ కనెక్షన్ కల్గి ఉండాలని తద్వారా సెల్‌ఫోన్‌లు డిస్ కనెక్ట్ కావాలని ఉద్బోదించారు. సాహిత్య సమాజానికి మేలు జరగాలంటే ప్రజలలో మార్పు రావాలని ఆదరణ పెరగాలని తద్వార

**తెలంగాణ సామాజిక అంతరంగ శోధన. ఇల్లు – వాకిలి కథలు – ప్రొఫెసర్ దార్ల వెంకటేశ్వరరావు**

ఇల్లువాకిలి కథలు పత్ర సమర్పణ విశ్లేషణలో బిఎస్ రాములుగారు ఆలోచన విధానం సమాజ హితం కోరి ప్రస్ఫుటంగా ఈ నవలలో వివరించారని అన్నారు. ఈ నవలలో తెలంగాణ యాసను ఉత్తర తెలంగాణ యాసను సందర్భోచితంగా వర్ణనలతో చక్కని పదజాలంతో పొందుపరచారని తెలిపారు. ఈసమావేశానికి డాక్టర్ జ్యోతిరెడ్డిగారు సమావేశకర్తగా వ్యవహరించారు.


























పుస్తకాల ఆవిష్కరణలో అతిథులు.








**జీవనయానం - సామాజిక వాస్తవికత - డా॥ విద్యావతి**

పత్ర సమర్పణ ద్వారా విశ్లేషిస్తూ సమసమాజం కొరకు అసమానతలు తొలగించడానికి బిఎస్ రాములుగారు తన రచనల ద్వారా వ్యక్తిగత అనుభవాలను తెలిసి తెలియని తన చిన్న తనంలో తండ్రిని కోల్పోయి దిక్కుతోచని సమస్యలతో బాధపడుతూ జీవనయానాన్ని మొదలుపెట్టాడు. ఎదుర్కొన్న అనుభవాలు జీవిత పాఠాలుగా మార్చుకొన్నారు. తన తల్లి చిన్నప్పుడు భర్తను కోల్పోయి ఆర్థికంగా చితికిపోయి దిక్కుతోచని స్థితిలో ఆత్మస్థైర్యాన్ని కూడగట్టుకొని బీడీలు చుడుతూ కుటుంబ భారాన్ని మోశారు. సమాజాన్ని తన వ్యక్తిగత జీవితంతో పోల్చుకొని ఎన్నో ఊళ్ళలో ఉన్న సామాజికి పరిస్థితులను ఆకలింపు చేసుకొని సమసమాజం కొరకు పాటుపడిన గొప్ప సామాజిక తత్వవేత్త. పరిచయాత్మక పీఠికలో రవీంద్రనాద్ ఠాగూర్, బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే లాంటి మహానుభావులను ఆదర్శంగా తీసుకుని రచనలను కొనసాగించారు. సోషలిస్టువిలువలను పెంపొందించడానికి అసమానతలను తొలగించి సమసమాజ నిర్మాణానికి తమ రచనలను ఉపయోగించుకున్నారు. ఆనాటి కథలలో ఆర్థిక సంబందాల ద్వారానే సమాజ నిర్మాణం ఆధారపడి కొనసాగిందని అరవింద్, విక్రాంత్ లత పాత్రలలో కొనసాగించడానికి తన ఆలోచనలను నవలలో వివరించారు. ఉద్యోగులకు సంబంధించి గిర్‌గ్లాని కమిషన్, 610 జీవో అమలు కాలేదని తెలంగాణ జీవన విధానంలో పేర్కొనడం జరిగిందని అన్నారు.

## విప్లవ దృక్పథంలోంచి బహుజన దృక్పథంలోకి బి.ఎస్. పయనం - డా॥ పగడాల నాగేందర్

పత్ర సమర్పణ విశ్లేషిస్తూ బిఎస్ రాములుగారు తన తొలి జీవిత కాలంలో క్రమశిక్షణను ఆర్ఎస్ఎస్ భావజాలం ద్వారా కొనసాగించారు. తదుపరి కాలంలో సమాజంలో జరుగుతున్న అసమానతలు, అన్యాయం ఎదుర్కొన్న ఆర్థిక సమస్యలు వ్యక్తిగతంగా అనుభవం ద్వారా విశ్లేషించారు. ఉపాధ్యాయునిగా, వార్డెన్‌గా ప్రభుత్వ ఉద్యోగాన్ని కొనసాగించి కుటుంబ శ్రేయస్సుకు దోహదపడ్డారు. కాని తన కుటుంబం కొరకే కాకుండా సమాజానికి జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక ప్రజలను చైతన్యపరచడానికి పూనుకున్నారు. తీవ్రంగా ఆలోచించి వామపక్ష భావాలను అనుసరించి ఉద్యోగాన్ని వదులుకొని అజ్ఞాతంలోకి వెళ్ళారు. ఆ కాలంలో అడవిలో వెన్నెల నవలలో ప్రజలను చైతన్య పరచడానికి విప్లవ భావాలను అందులో వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం తపన పడ్డారు. 1970లో నక్సల్‌బరి విప్లవోద్యమం, పశ్చిమ బెంగాల్, శ్రీకాకుళం, ఉత్తర తెలంగాణ ప్రాంతాలలో చెలరేగిన విప్లవ ఉద్యమాలు బిఎస్ రాములగారిని తీవ్రంగా ప్రభావితం చేశాయి అన్నారు.

### ఆగస్టు 22వ తేదీ సెమినార్ రెండో రోజు ...

ఉదయం **మూడవ సమావేశం** డాక్టర్ జ్యోతిరెడ్డి స్వాగత వచనాలతో ప్రారంభమైంది. ఉస్మానియా విశ్వవిద్యాలయం, కోటి మహిళా కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎస్.రఘు సభకు అధ్యక్షత వహించారు. నేటి నిజం పత్రిక సంపాదకులు బైసా దేవదాసు ఆత్మీయ అతిథిగా విచ్చేశారు. డాక్టర్ ఎస్.రఘు మాట్లాడుతూ అలిశెట్టి ప్రభాకర్ చెప్పినట్టు 'కొవ్వెక్కి' ఉండడం- కొవ్వొత్తులు ఆర్పడం జన్మదినం కాదని బిఎస్ రాములు తన జీవనయానం ద్వారా నిరూపించారని అన్నారు. బైసా దేవదాసు మాట్లాడుతూ బిఎస్ రాములు సామాన్యుల కోసం అసామాన్యమైన సేవలు చేసి, సమాజహితం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. డాక్టర్ కృష్ణ కౌండిన్య తేనెటీగలు ఉద్యమ చైతన్యం అనే అంశంపై పత్ర సమర్పణ చేస్తూ తేనెటీగలు కథల్లోనే అనేక అంశాలను విశ్లేషించారు. అణగారిన వర్గాల పక్షాన బిఎస్ రాములు నిలబడి రచనలు చేశారని అన్నారు. ఆయన మాట్లాడుతూ బిఎస్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. తెలంగాణ సామాజిక అంతరంగ శోధన ఇల్లు-వాకిలి కథల గురించి, ప్రొఫెసర్ దార్ల వేంకటేశ్వర్‌రావు ప్రసంగించారు. ఇల్లు-వాకిలి కథల ప్రత్యేకతను వివరించారు. బిఎస్ రాములు 'గెలుచుకున్న జీవితం' గురించి, డాక్టర్ యాకమ్మ విశ్లేషించారు. బిఎస్ రాములు కథా ప్రయాణం గురించి డాక్టర్ దేవేంద్ర వివరించారు. అన్నందాస్ జ్యోతి బిఎస్ కథల్లో కుటుంబ సంబంధాల ప్రాధాన్యతను వివరించారు.

స్వేచ్ఛ నుండి విముక్తి కథా సంపుటిలో యువత పాత్ర, సంపుటి ప్రత్యేకత గురించి సుదర్శన్ వివరించారు.

ఇల్లు-వాకిలి కథలో వస్తు వైవిధ్యం గురించి వేముల శరణ్య వివరించారు.

ఈ సమావేశానికి రామలక్ష్మీ సమావేశ కర్తగా వ్యవహరించారు. సమావేశంలో బిఎస్ రాములు రచించిన ఒక సృష్టి కర్త ఆత్మచింతన గ్రంథం రెండవ ముద్రణను ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యులు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్, డాక్టర్ ఆంజనేయ గౌడ్ పాల్గొన్నారు.

ముగింపు సమావేశానికి ఆత్మీయ అతిథులుగా డాక్టర్ పత్తిపాక మోహన్, నిజాం వేంకటేశం పాల్గొని, రెండు రోజులుగా నిర్వహించిన బిఎస్ రచనలపై మాట్లాడారు. ఈ సమావేశంలో బిఎస్ రాములు సాహిత్య సమాలోచన సెమినార్ పత్రాలతో కూడిన పుస్తకం బిఎస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

సదస్సు సంచాలకులు నిదానకవి నీరజ సదస్సు నివేదిక సమర్పించడంతో సదస్సు ముగిసింది. ఈ విధంగా బిఎస్ రాములు సాహిత్య సమాలోచన రెండు రోజుల జాతీయ సదస్సు పత్ర సమర్పణలతోపాటు, పుస్తకాల ఆవిష్కరణలతో దిగ్విజయంగా ముగిసింది. యువతకు ప్రేరణగా నిలిచింది.

### బి.ఎస్. రాములు ప్రతిభా పురస్కార గ్రహీతలు..

1 డా. వింజమూరి కామేశ్వరి - సాహిత్యం, సామాజిక సేవా రంగంలో
2 శ్రీ బైస దేవదాస్ - సాహిత్యం, సామాజిక సేవా రంగంలో
3 శ్రీ అన్నవరం దేవేందర్ - సాహిత్యం, సామాజిక సేవా రంగంలో
4 ఆచార్య బన్న అయిలయ్య - సాహిత్యం, పరిశోధనా రంగంలో
5 శ్రీ దాస్యం సేనాధిపతి - సాహిత్యం, సేవా రంగంలో
6 శ్రీ వనమాల చంద్రశేఖర్-సాహిత్యం, సామాజిక సేవా రంగంలో
7 శ్రీ హెచ్. రమేశ్ బాబు - సాహిత్యం, సినిమా పరిశోధనా రంగంలో
8 వకుళాభరణం కృష్ణమోహన్‌రావు-సామాజిక, సాంస్కృతిక సేవా రంగంలో
9 శ్రీ కళా జనార్ధన మూర్తి-సాంస్కృతిక, సామాజిక సేవా రంగంలో
10 డా. షేక్ అబ్దుల్ ఘనీ-సాహిత్యం, సామాజిక రంగంలో
11 మామిడి హరికృష్ణ-సాహిత్యం, సామాజిక, సాంస్కృతిక రంగంలో
12 మల్లయ్య భట్టు -సామాజిక సేవా రంగంలో
13 డా॥ కె. సాయిబాబ-సాహిత్యం, అనువాద రంగంలో
14 టంకశాల అశోక్-సాహిత్యం, జర్నలిజం, అనువాద రంగంలో
15 డా॥ ఆంజనేయ గౌడ్-సామాజిక, సేవా రంగంలో
16 శ్రీమతి నర్మద నోముల-పర్యటన, సాహిత్యం, సేవా రంగంలో
17 మధుకర్ వైద్యుల-సాహిత్యం, జర్నలిజం రంగంలో
18 శ్రీ గుడ్ల పరమేశ్వర్ 'ద్వివాగీశ్'-సాహిత్యం, అనువాద రంగంలో
19 శ్రీ రుస్తుం (చిత్రకారులు)-సాహిత్య, చిత్రకళా రంగంలో
20 జి. కృపాదానం, కరీంనగర్-సాహిత్య సాంస్కృతిక సేవా రంగంలో
21 కర్రె సదాశివ్ -సాహిత్య, పరిశోధనా రంగంలో
22 శ్రీమతి ఎడ్ల లక్ష్మి-సాహిత్య, సామాజిక రంగంలో
23 నందిగామ నిర్మల-సాహిత్య పరిశోధన రంగంలో

# బిఎస్ రాములు జీవితం స్ఫూర్తిదాయకం

## ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో బిఎస్ రాములు 70వ జన్మదిన వేడుకలు

తెలంగాణ రాష్ట్రంలోని వెనకబడిన కులాలకు చెందిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తూ, వారి అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తూ రచనలు చేస్తున్న బీసీ కమిషన్ చైర్మన్ బిఎస్.రాములు నేటి యువతరానికి స్ఫూర్తిదాయమని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.రవీందర్ అన్నారు. టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు మంతెన మధు ఆధ్వర్యంలో ఆగస్టు 23న ఉస్మానియ యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో బిఎస్ రాములు 70వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు బిఎస్ రాములు జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేయించారు. శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిఎస్ రాములు రాసిన ఒక సృష్టికర్త ఆత్మ చింతన, ప్రేమంటే ఏమిటీ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ బీసీల్లో వెనకబడిన వర్గాల ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా ఆయా వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేస్తూ, ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా సిఫార్సులు చేస్తున్నారని అన్నారు. బీసీ అభ్యున్నతే ధ్యేయంగా, ప్రజలను తన రచనలతో చైతన్యపరుస్తున్న బిఎస్ రాములు జీవితం భావి తరానికి స్ఫూర్తిదాయమకని అన్నారు.

తెలంగాణ ప్రజల జీవితం బిఎస్ రచనల్లో కనపడుతుందని, వాస్తవికతకు దగ్గరగా ఉంటుందని ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాములు, టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు మంతెన మధు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగబాలు, ప్రధాన కార్యదర్శి పడాల సతీశ్ అన్నారు. బిఎస్ రాములు జీవితంలోని ఎత్తుపల్లాలను బతుకుపోరు పుస్తకంలో కళ్లకుకట్టినట్లుగా ఆనాటి ఆర్థిక, సామాజిక పరిస్థితులు వివరించారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో బిఎస్ రాములు తన రచనల ద్వారా ఉద్యమానికి బాసటగా నిలిచారని అన్నారు.

సేవలు రచనలు సమాజానికి అద్దం వంటివని అన్నారు. మమతలు- మానవ సంబంధాలు అనే అంశంపై డాక్టర్ కర్రె సదాశివ పత్ర సమర్పణ చేస్తూ, బిఎస్ కథలు నేటి సమాజంలోని మంచీ, చెడులకు ప్రతిబింభాల్లాంటివని అన్నారు. నేటి సమాజంలో మృగ్యమవుతున్న మానవ సంబంధాలను బిఎస్ తన కథల్లో ఎత్తిచూపారని, వివరిస్తూ ఇందుకు ఉదాహరణగా పాతచీర కథ గురించి వివరించారు.


దేశీ తాత్వికుడు-విశాల స్వాప్నికుడు అనే అంశంపై నందిగామ నిర్మల పత్ర సమర్పణ చేస్తూ, బిఎస్ రాములు కథా స్వరూప, స్వభావాలను వివరించారు. డాక్టర్ కమల సుధారాణి స్వేచ్ఛ నుండి విముక్తి సంపుటి గురించి, వివరిస్తూ సున్నితమైన భావాలతో కూడిన కథలను పరిచయం చేశారు. ఈ సంపుటిలోని కథలు యువత, మనస్సులో ఉండే ఆశలు, ఆశయాలను వివరిస్తాయని చెప్పారు. చివరగా, బిఎస్ రాములు కథలు, చిన్నపిల్లలనుసైతం అలరిస్తాయని అనడానికి ఉదాహరణగా పదేళ్ల వయసు కూడా లేని మాస్టర్ సృజన్ సూర్య బిఎస్ రాములు కథలకు ప్రేరేపితుడై, బిఎస్ ఇంగ్లిష్ కథా సంపుటి జర్నీ ఆఫ్ లైఫ్ కథా సంపుటిలోని ఓల్డ్ సారీ గురించి వివరించారు. వీటన్నింటిపై బిఎస్ రాములు స్పందించి, ప్రసంగించారు.

ఈ సమావేశంలో నిదాన కవి నీరజ రచించిన కథల సంపుటి వాట్సప్ వార్, డాక్టర్ దేవేంద్ర రచించిన అడుగులు కథా సంపుటాలు, బిఎస్ రాములుతోపాటు బిఎస్ కమిషన్ సభ్యులు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్, జూలూరు గౌరీ శంకర్ చేతులుమీదుగా ఆవిష్కరించబడ్డాయి. ఈ రెండు కథా సంపుటాలు, బిఎస్ రాములుకు అంకితం చేయడం విశేషం.


**ఆగస్టు 22** మధ్యాహ్నం **నాలుగో సమావేశం** ప్రారంభమైంది. నేషనల్ బుక్ ట్రస్ట్ సంపాదకులు డాక్టర్ పత్తిపాక మోహన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా నిజాం వేంకటేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా నిజాం వేంకటేశం మాట్లాడుతూ బిఎస్ రాములుతో ఉన్న 50 ఏళ్ల అనుబంధాన్ని వివరించారు. పత్తిపాక మోహన్

24 పున్న అంజయ్య-సాహిత్య పరిశోధన రంగంలో
25 మంద భీంరెడ్డి -గల్ఫ్, సామాజిక, సేవా రంగంలో
26 డా॥ టి. రంగస్వామి-సాహిత్య, సేవా రంగంలో
27 డా॥ గిరిజా మనోహర్‌బాబు-సాహిత్య, సేవా రంగంలో
28 బి. నర్సింగరావు-సాహిత్యం, సామాజిక, సినిమా రంగాల్లో
29 దార్ల రామచంద్ర-సాహిత్య, సామాజిక రంగంలో
30 మద్దెర్ల రమేష్ -సాహిత్య, సామాజిక రంగంలో
31 కె. సీతారాములు-సాహిత్య, సాంస్కృతిక సేవా రంగాల్లో
32 గద్దపాటి శ్రీనివాస్-సాహిత్య రంగంలో
33 జయప్రకాష్ -సాహిత్యం, పరిశోధనా రంగాల్లో
34 హబీబ్ సుల్తాన్ అలీ-వినియోగదారుల సేవా రంగంలో
35 సుదీర్ సాంద్ర - వ్యక్తిత్వ వికాస రంగంలో
36 శ్రీ భూతం ముత్యాలు-సాహిత్య రంగంలో
37 డా. వాసరవేణి పరశురాం-బాల సాహిత్యంలో
38 డా. మారోజు దేవేంద్ర-పరిశోధనా రంగంలో
39 శ్రీ చిన్నయ్య -సాహిత్య రంగంలో
40 డా. పసునూరి రవీందర్-సాహిత్య రంగంలో
41 శ్రీమతి నిదానకవి నీరజ-పరిశోధన, బోధనా రంగాల్లో
42 శ్రీ గొల్లపల్లి సిద్ధార్థ-ఫొటోగ్రఫీ రంగంలో
43 శ్రీ ఎం. సి. శేఖర్ 'సిగ్మా'-ఫొటోగ్రఫీ రంగంలో
44 శ్రీ ఇప్పనపల్లి రమేశ్-ఫొటోగ్రఫీ రంగంలో
45 శ్రీమతి వడ్డేపల్లి సంధ్య-సాహిత్య, పరిశోధనా రంగంలో
46 డా. ఆంజనేయ గౌడ్-సామాజిక రంగంలో
47 శ్రీ తొగర్ల సురేశ్-సాహిత్య రంగంలో
48 శ్రీమతి కొత్త కృష్ణవేణి-సేవా రంగంలో



































49 శ్రీ మాడిశెట్టి గోపాల్–వ్యాఖ్యాన రంగంలో
50 శ్రీ అన్నవరం శ్రీనివాస్–చిత్రకళా రంగంలో
51 శ్రీమతి సంగెం అనిల–నృత్య కళా రంగంలో
52 శ్రీ ఎలగొండ రవి–సాహిత్య సంస్థల నిర్వహణ
53 శ్రీ వైరాగ్యం ప్రభాకర్–సాహిత్యం, బాలల వికాసంలో
54 శ్రీ జిందం అశోక్–సాహిత్య రంగంలో
55 కుమారి సాజిదా ఖాన్ –సినిమా సౌండ్ ఇంజనీరింగ్‌లో
56 శ్రీ బిల్ల మహేందర్–సాహిత్య రంగంలో
57 శ్రీ మాడిశెట్టి శ్రీనివాస్–సాహిత్య రంగంలో
58 శ్రీ ఉండ్రాళ్ళ రాజేశం–బాల సాహిత్య రంగంలో
59 డా. పోరెడ్డి రంగయ్య–సాహిత్య సేవా రంగంలో
60 శ్రీమతి బండారు జయవి–సాహిత్యం, సేవా రంగంలో
61 తిరునగరి శరత్‌చంద్ర–సినీ సాహిత్య పరిశోధనలో
62 శ్రీ రమేశ్ కార్తీక్ నాయక్–కవితా రచనలో
63 శ్రీ తండ హరీశ్–సాహిత్య రంగంలో
64 డా. ప్రతాప్ కౌటిల్యా–సాహిత్యం, సైన్స్ రంగంలో
65 దాసరి శాంతకుమారి, సిద్దిపేట–సాహిత్యంలో
66 వర్కాల వసుమతి (వేదం ఆర్ట్స్)–సాంస్కృతిక, కళా రంగాల్లో
67 డి. జాహ్నవి –సాంస్కృతిక, కళా రంగాల్లో

# పరిపూర్ణుడు బి.యస్.రాములు

## –రాష్ట్ర హోంశాఖా మాత్యులు మహమూద్ అలీ



బి.ఎస్. రాములును జ్ఞాపికతో సత్కరిస్తున్న తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ. వేదికపై దైవజ్ఞశర్మ, కళా జనార్ధనమూర్తి, వకుళాభరణం క్రిష్ణమోహన్, డా॥ అంకం, జి. కృపానందం, బైస దేవదాసు.

నాలుగు దశాబ్దాలుగా ప్రజలను చైతన్యపరుస్తూ, రచనలు చేస్తున్న బిఎస్ రాములు జీవితం పరిపూర్ణమైందని రాష్ట్ర హోంశాఖా మాత్యులు మహమూద్ అలీ అన్నారు. రవీంద్రభారతిలో **ఆగస్టు 19 నుండి 23** వరకు నిర్వహించిన సప్తతి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు బిఎస్ రాములు 70వ జన్మదిన వేడుకలకు రాష్ట్ర హోంశాఖామాత్యులు మహమూద్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీసీ కమిషన్ సీనియర్ సభ్యుడు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు సభాధ్యక్షత వహించారు. వివిధ జిల్లాల నుండి వందలాదిమంది సాహితీ అభిమానులు, రచయితలు, కవులు తరలివచ్చి, బిఎస్ రాములుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. బిఎస్ రాములు నిలువెత్తు చిత్రపటాన్ని అందజేశారు. సిరిసిల్ల అభిమానులు బిఎస్ రాములు చిత్రాన్ని మగ్గంపై నేసి, బహూకరించారు. బిఎస్ రాములు రాసిన ప్రేమంటే ఏమిటీ పుస్తకంతోపాటు మారోజు దేవేంద్ర రచించిన అడుగులు, అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్.నీరజ రచించిన వాట్సప్ వార్ పుస్తకాలను ఆవిష్కరించారు. వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన భాషా వేత్తలు, సాహితీప్రియులు, సామాజిక సేవ రంగాల్లో విశేషంగా కృషి చేసిన 300మందికి పైగా పురస్కారాలు అందజేశారు. బిఎస్ రచించిన పుస్తకాలు అందజేశారు. సమాజ హితం కోసం పాటుపడుతూ, యువ రచయితలు, సాహితీవేత్తలు, సామాజిక సేవకులకు పురస్కారాలు అందజేస్తూ, ప్రోత్సహిస్తున్న బిఎస్ జీవితం పరిపూర్ణమైనదని రాష్ట్ర హోంశాఖామాత్యులు మహమూద్ అలీ అన్నారు.

బిఎస్ రాములు జన్మదిన వేడుకలను విలాసవంతంగా కాకుండా సాహితీ, సామాజిక సంబురాలు జరుపుకోవడం, వందలాదిమంది సాహితీవేత్తలకు పురస్కారాలతో గౌరవించడం శ్లాఘనీయమని అన్నారు. 70ఏళ్ల వయసులో కూడా అట్టడుగువర్గాల సంక్షేమానికి పాటుపడుతున్నారన్నారు. ప్రజా సాహిత్యాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్న బిఎస్ జీవితం భావి తరాలకు ఆదర్శమని అన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలను చైతన్యపరిచే రచనలు చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి, నిరంతరం సాహిత్యం వెలువరిస్తున్న కృషీవలుడు బిఎస్ రాములు అని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. ఇల్లు–వాకిలి, వేపచెట్టు, స్వేచ్ఛనుండి విముక్తి, బతుకుపోరు చికాగోలో నానమ్మ వంటి పుస్తకాలు రాస్తున్న అవిశ్రాంత రచయిత బిఎస్ అని కొనియాడారు. పీడితవర్గాల పట్ల నిలబడి, రాజీలేని సాహిత్యాన్ని వెలువరించారని అన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు టంకశాల అశోక్, అధికార భాషా సంఘం అధ్యక్షుడు దేవులపల్లి ప్రభాకర్‌రావు, ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీసీ కమిషన్ సభ్య కార్యదర్శి అనిత రాజేంద్ర, బీసీ కమిషన్ సభ్యులు వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, జూలూరు గౌరీశంకర్, డాక్టర్ ఆంజనేయ గౌడ్, నేటినిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాసు, త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా విఎస్.జనార్ధన మూర్తి, సరస్వతీ ఉపాకుల దైవజ్ఞశర్మ,డాక్టర్ గిరిజా మనోహర్,దాస్యం సేనాధిపతి, ఎన్.నిర్మల, కొత్త కృష్ణవేణి, జి.కృపానందం, కర్రె సదాశివ తదితరులు పాల్గొన్నారు.

## కడారు మనో గీతికలు

వయసులో వున్నప్పుడు
ముహూర్తాలు కుదరకపాయే!
ముహూర్తాలు కుదిరినప్పుడు
వయసు దాటిపాయే!

ఆదర్శానికి తులసి
ఆచరణలో గంజాయి!
ఇంట్లో రామయ్య, వీధిలో కృష్ణయ్య
ఎంతైనా.. మనిషి మహానటుడు!

బట్టతల వాడు జుట్టు పీక్కున్నా
మెదడు లేని వాడు బుర్ర గోక్కున్నా
లెక్క తప్పినవాడు చుక్కల దిక్కు చూసినా
పర్యవసానం నిండు సున్నా!

మనసు వికలమైతే
సకలం కలకలం
సమస్యల సుడిగుండాలు!
అయినా పారిపోవడం కాదు జీవితం!

పాత జ్ఞాపకాలు
పచ్చ బొట్లు!
మసకబారినా మాసిపోవు
బ్రతికినంత కాలం శాశ్వతం!



–కడారు వీరారెడ్డి
సెల్: 9392447007

## నేటి నిజాలు




# "తెలుగు భాష - పరిరక్షణ - మనుగడ"

మధురమైన మాతృభాషను, సాహిత్య సంపదను, భావితరాలకు అందించవలసిన బాధ్యత నేటితరంపై ఎంతో ఉంది. ఏ భాషలో వ్రాయాలన్నా ముందుగా మాతృభాషలో చక్కగా అభ్యసించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది. ఎన్ని భాషలు నేర్చుకున్నా, తెలుగు భాషను ప్రేమించండి. తెలుగు భాష గొప్పది కాదని ఏ తెలుగు వాడూ అనలేడు, అనడు. మాతృభాషలో పట్టు సాధించడం ద్వారానే ముగిలిన భాషల్లో ప్రావీణ్యం పొందగలుగుతాం. తెలుగు భాష మాధుర్యాన్ని ఒడిసిపట్టి ప్రతీ తెలుగు గుండెలోకి ఒంపాలి. తెలుగు తీయ తేనీయ భాష అని చాటి చెప్పాలి. తెలుగు భాష పరిరక్షణకు తెలుగు ప్రజలంతా నడుం బిగించాలి. భాష ద్వారానే సమాజావృద్ధి సాధ్యపడుతుందని గ్రహించాలి. పటిష్టమైన పునాది ఉన్న తెలుగుకు మరణమంటూ ఉండదు.


సులభంగా గ్రహించడానికి, స్పష్టమైన భావప్రకటనకు, మాతృభాషను మించినది లేదు. మాతృభాషలో ప్రావీణ్యత ఉంటేనే పరభాషలో నైపుణ్యాన్ని సంపాదించగలుగుతాం. భాషాభివృద్ధికి అధిక ప్రాధాన్యతమిస్తామంటూ మరో వైపు ఆంగ్ల మాధ్యమం పాఠశాలలకు అనుమతిస్తున్నారు. ఎన్ని చేసినా ఫలితం ఆశించినంతగా లేదు. ప్రాథమిక విద్యా స్థాయి నుండి కళాశాల విద్య వరకు తప్పనిసరిగా తెలుగును అమలు పరచాలి. పాలనా వ్యవహారాలన్నీ తెలుగులోనే ఉండాలి. ప్రభుత్వం వారు తెలుగుకు అవకాశం ఇస్తూ ఉద్యోగాలలో తెలుగు చదివిన వారికి ప్రాధాన్యత కల్పించాలి. పోటీ పరీక్షలు తెలుగులోనే నిర్వహించాలి. తెలుగు భాషాభివృద్ధికి తోడ్పడాలి.

పొరుగు రాష్ట్రాల ప్రజలకు తమ మాతృభాషలో ప్రేమ ఉన్నదని, అది మనకు లేదని, మరి ఆ ప్రభుత్వాలు పరిపాలనను పూర్తిగా తమ భాషల్లోనే అందిస్తున్నారు. విద్యారంగంలో వినియోగించు కుంటున్నారు. అవసరాలకు తగ్గట్టు తమ భాషలను అభివృద్ధి చేసుకుంటున్నారు. మన నేతలు కూడా తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలి. తెలుగు భాష మనుగడ కోసం, భాషా ప్రేమికులు, భాషా పోషకులు మరింత విస్తృతంగా తెలుగు గౌరవాన్ని ఇనుమడింపజేసేలా రచయితలను ప్రోత్సహించాలి. ప్రపంచ స్థాయిలో తెలుగుకు ప్రత్యేక స్థానం కల్పించేలా భాషా సాహిత్యాన్ని కాపాడేలా యువత ప్రత్యేక కృషి చేయాలి. తెలుగులో ఉన్నత స్థానాలు సంపాదించిన వారు ఎందరో ఉన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుంటే చాలు. ఎంతటి విజయాన్నైనా సాధించగలుగుతాం. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కూడా అభివృద్ధి చేయాలి. తెలుగు భాషాభివృద్ధికి నిధులు కేటాయించి, భాషా పండితులను నియమించి, పాలనా పరంగా కూడా తెలుగును ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలి.

తెలుగు భాషను నిర్లక్ష్యం చేయడం తగదు. తమిళ ప్రాంతం ప్రజలు ఆయా భాషల పట్ల చూపిస్తున్న మక్కువ మనం మన భాష పట్ల చూపాలి. తెలుగు భాషకు ప్రాచీనతా హోదా ఇచ్చిన ప్రభుత్వాల శ్రద్ధ తక్కువగా ఉండడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండడం లేదు. క్షేత్ర స్థానం నుంచి కృషి జరగాలి.

తెలుగులో వ్యవహారిక భాషకు ఎనలేని సేవ చేసినందుకు గుర్తింపుగా గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని "తెలుగు భాషా దినోత్సవం"గా ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రక పరిణామం. కళాప్రపూర్ణ గిడుగు రామ్మూర్తి పంతులు 1863 ఆగష్టు 29న వీర్రాజు, వెంకమ్మ దంపతులకు శ్రీకాకుళం జిల్లా, పర్వతాలపేటలో జన్మించినారు. ఈయన తెలుగు భాషకు శ్రీకారం చుట్టారు. ఆ తరువాత ఎందరో మహానుభావాలు తెలుగును ప్రోత్సహిస్తూ వెలుగులోకి తెచ్చారు. 1940 జనవరి 22న కనుమూశారు. తెలుగు భాష, తెలుగు జాతి ఉన్నంత వరకూ గిడుగు రామ్మూర్తి పేరు నిలబడే ఉంటుంది.

గిడుగును స్మరించుకుందాం !
తెలుగు భాష ఆధునికతకు కృషి చేద్దాం !!




–తాడినాడ భాస్కరరావు
9441831544

## నిజాలు!

కన్నీరు మాత్రం కార్చకండి
వరద మరింత ముంచేస్తుందేమో.
చెన్నై, ముంబై, వైజాగ్ కోచీ
ముంచిన వానా వరదల బూచి.
ఆస్తులు కరిగిపోవు
చేసే ఆ కాస్త సాయానికే.
ప్రాణం పోద్దాం,మానవత్వానికి
ప్రకృతి వికటించి, విపత్తు సంభవించినా.
ఉడతాభక్తి
కష్టం కాస్త పంచుకుందాం, కవితలతోనైనా.
కలతేల కైత భవితకై
మర్కట కిషోరమైతేనే మనుగడ.
ఉవ్విళ్ళూరుతుంది కెమరా
నీ అందాన్ని బంధించే అవకాశం కోసం.
పలుకూ స్పృశిస్తుంది ఎదను
గాయపరుస్తూ, అనునయిస్తూ, ద్వంద్వంగా.



–గొల్లపెల్లి రాంకిషన్
9849693324.



## నేటినిజం చందా వివరాలు

ప్రతి వారం ప్రచురిస్తున్న 'సాహితీ కెరటాలు' గల 'నేటినిజం' 260 సంచికలు + పోస్టల్ ఛార్జీలు కలుపు కుని **5** సం॥రాలకు రూ.**700/-**, **10** సం॥రాలకు రూ **1200/-** మీ చందాను 'నేటినిజం' తెలుగు దినపత్రిక పేరిట ఎం.ఓ. లేదా డిడిగానీ, ఈ క్రింది అడ్రసుకు పంపగలరు.

'నేటినిజం' దినపత్రిక, ఎస్ఆర్‌టి–74, జవహర్‌నగర్,
హైదరాబాద్–500 020.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.